# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త




శుక్రవారం 05, జులై 2024 16 పేజీలు




## సీజనల్ వ్యాధుల పట్ల ముందస్తు చర్యలు తీసుకోవాలి

16వ పేజీలో...

కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్





# ఆశల పల్లకిలో!

## రేపే ఇద్దరు సీఎంల భేటీ

ఐదు గ్రామ పంచాయతీలపై చర్చ

కాంగ్రెస్ ఓకే మరి ఏపీ సీఎం మాటేంటి..??

భద్రాచలం ఏజెన్సీలో తీవ్ర ఉత్కంఠ

వివరాలు 2లో..

భద్రాచలం, ప్రభాతవార్త : తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఆంధ్ర సీఎం చంద్రబాబు మధ్య హైద్రాబాద్ వేదికగా శనివారం భేటి జరగనుంది. ముంపు విభజన చట్టంపై ఇరు రాష్ట్రాల సీఎంలు ఈ భేటీలో చర్చించనున్నారు. దాదాపు పదేళ్ల తర్వాత తెలుగు రాష్ట్రాల సీఎం సమావేశం జరగనుండటంతో ఈ భేటీకి అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. అయితే ఇప్పుడు అందరి దృష్టి భద్రాచలంకు చెందిన ఆంధ్రాలో కలిసిన ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలోకి తీసుకొస్తామని మేనిఫెస్టోలో ప్రకటించింది. అంతేకాదు గురువారం దేశ ప్రధాని మోడీని కలిసి ఐదు గ్రామ పంచాయతీల వ్యవహారం తెలిపామని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. దీంతో కాంగ్రెస్ ఈ విషయంలో చాలా క్లారిటీ చూపించింది. ఇక ఆంధ్ర సీఎం చంద్రబాబు మదిలోఏముందో అంతు చిక్కటం లేదు. ఈ ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణకు ఇచ్చేందుకు బాబు ఒప్పకుంటారా...? లేదా అడ్డుకుంటారా...? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఈ క్రమంలో భద్రాచలం ఏజెన్సీలో ఉత్కంఠ నెలకొంది.

## మహిళపై కత్తితో దాడి

3లో..



16వ పేజీలో...

## ఆగస్టు 15నాటికి లింక్ అవుతుందా!

సీతారామపై కర్షకుల కోటి ఆశలు

ఈ సంవత్సరం కూడా సాగర్ జలాలపై నిరాశే

సీతారామపై తుమ్మలతో సహా మంత్రుల ప్రత్యేక దృష్టి

ఖమ్మం జిల్లాలో 1.60లక్షల ఎకరాల సాగునీరు













# ఆశల పల్లకిలో....!

**- రేపు ఇద్దరు సీఎంల భేటీ -**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల సమావేశం శనివారం హైదరాబాద్ ప్రజాభవన్‌లో జరగనుంది. ఇద్దరు తెలుగు రాష్ట్రాల సీఎంలు రేవంత్‌రెడ్డి, చంద్రబాబునాయుడు ఈ భేటీలో పాల్గొననున్నారు. ముంపు విభజన చట్టంకు సంబంధించి ఇరు రాష్ట్రాల వాటాల పంపకాలపై ఇతర పలు అంశాలపై చర్చించనున్నారు. దాదాపు 10ఏళ్ల తర్వాత చక్కని వాతావరణంలో ఇద్దరు ముఖ్యమంత్రుల సమావేశం జరగనున్న నేపథ్యంలో సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్నసమస్యలు పరిష్కారం అవుతాయి అన్న ఆశాభావం నెలకొంది. ప్రధానంగా భద్రాచలంకు చెందిన ఆంధ్రాలో కలిసిన ఐదు గ్రామ పంచాయతీల వ్యవహారంపై చిక్కుముడి వీడే అవకాశం ఉందని జోరు చర్చ సాగుతోంది. ఈ ఐదు పంచాయతీల వ్యవహారంలో కాంగ్రెస్ పూర్తి మద్దతినిస్తోంది. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఈ ఐదు గ్రామ పంచాయతీలు తెలంగాణకు ఇచ్చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలోనే ప్రకటించింది. ఢిల్లీలో గురువారం దేశ ప్రధాని మోదీని కలిసి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కులు ఈ ఐదు గ్రామ పంచాయతీల వ్యవహారం తేల్చాలని వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఇదే విషయాన్ని ఢిల్లీ పాత్రికేయుల ముందు డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. అయితే ఈ ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణకు ఇచ్చేందుకు ఏపీ సీఎం చంద్రబాబు ఒప్పుకుంటారా లేదా..? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. గతంలో ఏపీ సీఎం జగన్, తెలంగాణ సీఎం కేసీఆర్‌లు ఈ ఐదు గ్రామ పంచాయతీ వ్యవహారంలో ముందడుగు వేయలేదు.ప్రస్తుతం ఈ ఇరు రాష్ట్రాల సీఎంల మధ్య సయోధ్య వాతావరణం నెలకొన్న నేపథ్యంలో ఈ ఐదు గ్రామ పంచాయతీల వ్యవహారం ఒక కొలిక్కి రావటం ఖాయమన్న సంకేతాలు వెలువడుతున్నాయి.

**- భద్రాచలం ఏజెన్సీలో తీవ్ర ఉత్కంఠ -**

ఈ ఐదు గ్రామ పంచాయతీలతోనే భద్రాచలం భవితవ్యం ఆధారపడి ఉంది. ప్రస్తుతం భూ సమస్య నెలకొన్న నేపథ్యంలో ఈ ఐదు గ్రామ పంచాయతీలు భద్రాచలంలో కలిస్తే పుణ్యక్షేత్రం అభివృద్ధి బాట పడుతుంది. ఈ ఐదు గ్రామ పంచాయతీలను అక్కడి ప్రజలు కూడా తెలంగాణలో కలపాలని ముక్త కంఠంతో కోరుతున్నారు. దశల వారి పోరాటాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ ప్రజా ప్రతినిధులు సైతం ఈ ఐదు పంచాయతీలు తెలంగాణలో కలపాలని గట్టిగా తమ స్వరాన్ని వినిపిస్తున్నారు. పదేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఈ ఐదు గ్రామ పంచాయతీల వ్యవహారంపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఎటువంటి పరిణామాలకు దారితీస్తుందోనని సర్వత్ర టెన్షన్ అలుముకుంది. ప్రధానంగా భద్రాచలం ఏజెన్సీలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ విషయంపై రామభక్తులు కూడా అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## ఎత్తిపోతల పనులు పూర్తి గావించాలి

*నడిగూడెం ప్రభాతవార్త:*



మండల పరిధిలోని ఆర్ 9 ఎత్తిపోతల పథకాల పనులు పూర్తిగావించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరు వెంకటరెడ్డి కోరారు. గురువారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డికి విన్నవించారు. స్పందించిన ఉత్తం సంబంధిత శాఖ ఉన్నత అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. నిర్దేశించిన ఎకరాలకు నీరందక రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఎత్తిపోతల పథక మరమ్మతులు కూడా జరిపించాలని ఆదేశించారు. మరమ్మతులు పూర్తయితే రైతుల ఇబ్బందులు తొలగనున్నాయి.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ మంత్రి ఉత్తమ్‌కు వినతి

*కోదాడ ప్రభాతవార్త:*



చాలీ, చాలని వేతనాలతో అనేక ఏండ్లుగా దుర్భర జీవితం జీవిస్తున్నామని తమ సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కోదాడ మున్సిపల్ కార్మికులు గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ.. కనీస వేతనం రూ.26వేలు అందజేయాలని, ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాల్లోనూ ప్రాధాన్యత కల్పించాలన్నారు. మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొమ్ము నాగేశ్వరరావు, కార్యదర్శి కుడుముల గోపి, ఉపాధ్యక్షులు యలమర్తి వెంకటేశ్వర్లు, మాతంగి నాగమణి, కుడుముల ధనమ్మ, బ్రహ్మం, మంగమ్మ, నాగరాజు, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు శంకుస్థాపన

*అనంతగిరి ప్రభాతవార్త:*

2016 అక్టోబర్ 11న దసరా పండుగ సందర్భంగా హైదరాబాద్ జిల్లాని మినహా మిగిలిన జిల్లాలను మండలాలను పునర్వ్యవస్థీకరించి అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పునర్వ్యవస్థీకరణలో భాగంగానే కోదాడ నియోజకవర్గంలో అనంతగిరి మండలం ఏర్పడింది. మండలంలో తహసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయం పోలీస్ స్టేషన్‌లకు సొంత భవనాలు గత ప్రభుత్వం నిర్మించలేదు. జులై 4న రూ.3కోట్ల నిర్మాణ వ్యయంతో నిర్మించ తలపెట్టిన నూతన భవనాలకు తెలంగాణ పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ కాలంలో మండలాల విభజన జరిగిన తర్వాత మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం విఫలం అయిందని విమర్శించారు. ప్రభుత్వం నూతన భవనాలు నిర్మాణాలకు మౌలిక సదుపాయాల కల్పనకు కట్టుబడి ఉన్నట్లు దానిలో భాగంగానే మూడు కోట్ల రూపాయలతో ప్రభుత్వ భవనాలను మంజూరు చేసినట్టు పేర్కొన్నారు. త్వరగా భవన నిర్మాణాలు చేపట్టాలని కలెక్టర్‌కు సూచించారు. మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తేజస్ నందలాల్ పవార్, ఆర్డీవో సూర్యనారాయణ, ఏఎస్పీ నాగేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్రావు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం



**మానవత్వం చాటుకున్న జాంబవవారుసులం గ్రూపు సభ్యులు ప్రముఖ వైద్యులు డాక్టర్ ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు ద్వారా చిన్నారులకు అందజేత**

*ఖమ్మం, జులై 4, ప్రభాతవార్త:*

ఖమ్మం జిల్లా, బోనకల్ మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన నల్లమల కృష్ణంరాజు, స్వర్ణకుమారి దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులు అందరూ ఇటీవల కోదాడలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించటంతో వారి ఇద్దరు కుమారులు కౌశిక్ (7), కార్తిక్ (4)లు అనాధలుగా మిగిలిపోయారు. దీంతో జాంబవ వారసులం గ్రూపు సభ్యులు అందరూ సహకరించి సేకరించిన రూ.1,00,000/- లక్ష రూపాయలను గురువారం ప్రముఖ వైద్యులు డాక్టర్ ఇసంపల్లి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా చిన్నారులకు అందజేయడం జరిగింది. కనిపెంచిన కన్న తల్లిదండ్రులకే అన్నం పెట్టలేక వదిలేస్తున్న ఈరోజుల్లో రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులను మంచి మనసుతో లక్షరూపాయలు ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్న జాంబవారసులం గ్రూపు సభ్యులకు గోవిందాపురం గ్రామస్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల అమ్మమ్మ, తాతయ్యలతో పాటు జాంబవ వారసులం గ్రూపు సభ్యులు పేరెల్లి శ్రీను, మరికంటి కన్నారావు, పెనుగూరి కోటేశ్వరరావు, అరెంపుల అంబేద్కర్, సరిగంజి నాగేశ్వరరావు, నారపోగు సుదర్శన్, దేవరకొండ అంబేద్కర్, యడెల్లి వెంకట్, నరేష్, కిషోర్,రాములు, కర్ణాకర్, సైదులు, రవి, రమేష్ పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ, అక్రమ అబార్షన్లు చేస్తే కఠిన చర్యలు

**కోదాడ ప్రభాతవార్త:** జిల్లాలో స్కానింగ్ సెంటర్‌లో నిర్వాహకులు ఎవరైనా లింగ నిర్ధారణ, అక్రమ అబార్షన్లు చేస్తే కఠినమైన చర్యలు, క్రిమినల్ కేసులు పెడతామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోట చలం హెచ్చరించారు. కలెక్టర్ ఆదేశానుసారము జిల్లాలోని అన్ని స్కానింగ్ సెంటర్లను ప్రత్యేక బృందాలతో తనిఖీ చేస్తున్నట్లు, నివేదిక సమర్పించనున్నట్లు తెలిపారు. గురువారం కోదాడ పట్టణంలో సత్య నర్సింగ్ హోమ్, దేవి డయాగ్నస్టిక్, స్కానింగ్ సెంటర్ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. నిర్వాహకులకు స్కానింగ్ సెంటర్ నిర్వహణపై అవగాహన కల్పించారు. అనుమతులు లేకుండా స్కాన్ మిన్ నిర్వహిస్తున్న అర్చన నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ ఎల్.భాస్కరరావు శేష కుమారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీలలో ప్రత్యేక బృందము డాక్టర్ పి.వెంకటరమణ, విస్తరణ, మీడియా అధికారి అంజయ్య గౌడ్ పాల్గొన్నారు.



## రాష్ట్రంలో కోదాడ పురపాలక సంఘాన్ని అగ్ర స్థానంలో నిలుపుతాం

**-అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు**

**-కోదాడ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: మంత్రి ఉత్తమ్**

*కోదాడ ప్రభాతవార్త:*

కోదాడ పురపాలక సంఘాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని భారీ నీటిపారుదల, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులు తాము చేయవలసిన కార్యక్రమాలలో అలసత్వం వహిస్తే సహించేదే లేదని హెచ్చరించారు. పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. ఏ సమస్య ఉన్నా ఎమ్మెల్యే పద్మావతి ద్వారా తన దృష్టికి తేవాలన్నారు. జాతీయ రహదారిపై ఉన్న కోదాడ విద్యా, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తాము ఇద్దరం కట్టుబడి ఉన్నామన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల




మట్లాడుతూ.. కోదాడ మున్సిపాలిటీకి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పాలకవర్గం ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్‌ను ఘనంగా సన్మానించారు. మున్సిపల్ పరిధిలో నిర్మించనున్న షాదీ ఖానా స్థలాన్ని పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. అనంతరం పట్టణంలో రూ.19.60 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరన తేజస్ నందలాల్ పవార్, ఆర్డీవో సిహెచ్.సూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, మున్సిపల్ కమీషనర్ రమాదేవి, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, తహసీల్దార్ సాయి గౌడ్, వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుల పరామర్శ

*నడిగూడెం ప్రభాతవార్త:*

టీడీపీ మండల అధ్యక్షుడు దొంతగాని శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతుండగా గురువారం ఆ పార్టీ నాయకులు పరామర్శించారు. త్వరగా కోలుకుని తిరిగి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. శ్రీనివాస్‌ను పరామర్శించిన వారిలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లపు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు ఎస్.కె.జహీర్, కార్యదర్శి దేవ రంగుల వీరన్న, నడిగూడెం, కే ఆర్వీపురం గ్రామ శాఖల అధ్యక్షులు సీతయ్య, చక్రాల పిచ్చయ్య, నాయకులు లింగస్వామి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ జలాలు రాకపోయినా

# ఆగస్టు 15 నాటికి సీతారామ ప్రాజెక్ట్ ద్వారా నీరందిస్తాం

**- మంత్రి తుమ్మల చిరకాల వాంఛ నెరవేరనుంది**

**- సీతారామ ప్రాజెక్ట్ ఎస్ఇ రైతులకు హామి**

*తల్లాడ, జులై 04, ప్రభాతవార్త*

సాగర్ జలాలు రాకపోయినా వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిరకాల వాంఛ అయిన సీతారామ ప్రాజెక్టు ద్వారా ఆగస్టు 15 నాటికి సత్తుపల్లి నియోజకవర్గంలోని మూడు మండలాల రైతులకు సాగునీరు అందిస్తామని సీతారామ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి, ఈఈ అర్జున్ రైతులకు హామి ఇచ్చారు. తల్లాడ మండలంకు సమీపంలో సీతారామ ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతుండగా మండలానికి చెందిన దాదాపు వంద మంది నాయకులు పనులను పరిశీలించడం కోసం వెళ్ళగా ఈ మేరకు కాంట్రాక్టర్ మొగిలి శ్రీనివాసరెడ్డి సమక్షంలోనే అధికారులు రైతులకు హామి ఇచ్చారు. లంకాసాగర్ ప్రాజెక్టుకు సీతారామ ప్రాజెక్టు ద్వారా 20 వేల ఎకరాలకు కల్లూరు నుండి మధిర బ్రాంచి కెనాల్‌కు దాదాపు పది వేల ఎకరాలు, మల్సూరు తండా నుండి మిట్టపల్లి, కేశవాపురం, పుణ్యపురం వరకు, గోపాల పేట నుండి అన్నారుగూడెం, బిల్లుపాడు, వెంగన్నపేట, అంజనాపురం, మల్లారం, పినపాక, కొడవటిమెట్ట రైతులకు మిషన్ భగీరథ ద్వారా సీతారామ ప్రాజెక్టు పనులు పూర్తయితే సాగుకు ఇబ్బంది ఉండదు. పదమూడు సంవత్సరాల నుండి సిరిపురం, గోపాలపేట మేజర్ల పరిధిలో వేలాది ఎకరాల్లో నీరు రాకపోవడంతో భూములు ఎడారిగా మారాయని రైతులు అధికారుల ముందు వాపోయారు. తుమ్మల పట్టుబట్టి తన చిరకాల వాంఛ అయిన



సీతారామ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి లక్షా ఇరవై వేల ఎకరాలకు సాగు నీరు అందించాలనే ఏకైక లక్ష్యంతో సీతారామ ప్రాజెక్టు భూములు కోల్పోయే రైతులకు ప్యాకేజి ప్రకటించకపోయినా తుమ్మలపై ఉన్న నమ్మకంతో రైతులు కాలువ నిర్మాణానికి అభ్యంతరం లేదని చెప్పడంతో పనులు వేగంగా సాగుతున్నాయి. సాగునీటి రంగంపై పూర్తి అవగాహన ఉన్న నేపథ్యంలో తుమ్మల అవకాశం దొరికితే సీతారామ ప్రాజెక్టు పనులను ఆయన స్వయంగా పరిశీలిస్తూ అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు చేయడంతో పాటు సమీపంలోని రైతులను కూడా పనులు జరుగుతున్న పరిస్థితిని పరిశీలించమని కోరిన నేపథ్యంలో బుధవారం రైతు ప్రతినిధులు దుండేటి వీరారెడ్డి, మారెళ్ళ లక్ష్మణరావు, అనుమోలు బుద్ది సాగర్, కొమ్మినేని ప్రభాకర్‌రావు, మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావు సమక్షంలో సాగర్ పనులను పరిశీలించి, అధికారుల నుండి వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి కృష్ణారెడ్డి, దీవెల బాబు, గోవిందు శ్రీను, ఎర్రి నరసింహారావు, రాయల రాము, సామినేని రామప్పారావు, వేమిశెట్టి నాగన్న, మూకర ప్రసాద్, బీరెడ్డి ముత్తారెడ్డి, మారెళ్ళ మల్లిఖార్జున్, తాళ్ళ జోసెఫ్, పగడాల లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



*గోదావరి నీటితో రైతుల పాదాలు కడుగుతాం....*

సీతారామ ప్రాజెక్టుకు భూములిచ్చిన రైతుల పాదాలను గోదావరి జలాలతో ప్రాజెక్టు నీరు విడుదల చేసిన రోజు కడుగుతామని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి వెల్లడించారు. రైతులతో కలిసి సాగర్ కాలువ పనులను పరిశీలించిన అనంతరం కాంట్రాక్టర్, అధికారుల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత మూడు, నాలుగు సంవత్సరాల నుండి ఏన్కూరు ప్రధాన కాలువ నుండి సాగర్ జలాలకు రాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని గమనించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీతారామ ప్రాజెక్టు పూర్తి చేస్తే సిరిపురం, గోపాలపేట మేజర్లతో పాటు కల్లూరు, లంకాసాగర్ ప్రాజెక్టు, వివిధ గ్రామాల్లో చెరువులు నింపుకోవడం ద్వారా వేలాది ఎకరాల్లో పంటలు పుష్కలంగా పండుతాయని అపర భగీరథ యత్నంలో కీలక పాత్ర పోషించిన తుమ్మల నాగేశ్వరరావుకు, సహకరిస్తున్న అధికారులకు, కాంట్రాక్టర్లకు, సీతారామ ప్రాజెక్టు నీరు విడుదల చేసిన రోజు వారి పాదాలు కడగాలని నిర్ణయించడం జరిగిందని ఈ సందర్భంగా అధికారులు, కాంట్రాక్టర్లు కూడా త్వరితగతిన పనులు పూర్తి చేసి, రైతుల సంక్షేమం కోసం పాటుపడాలని వీరారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# మహిళపై కత్తితో దాడి



**- ఆస్పత్రికి తరలించిన స్థానికులు**

**- తలపై, మెడపై 54 కుట్లు పడ్డాయని తెలిపిన వైద్యులు**

*రుద్రంపూర్, జూలై 4 - ప్రభాతవార్త:*

అప్పటి వరకు తన ఇంట్లో తన పిల్లలతో కలిసి ఉన్న మహిళపై బయటి నుంచి ముఖానికి మాస్క్ కట్టుకొని వచ్చిన మరో మహిళ కత్తితో దాడి చేయడంతో ఆ పిల్లలకు ఏం జరుగుతుందో కూడా తెలియని అయోమయ పరిస్థితి. అసలు తన తల్లికి ఏం జరుగుతోంది, తాము ఏం చేయాలో కూడా అర్థంకాని అయోమయంలో పడ్డారు. వెంటనే భయంతో బయటికి పరుగులు తీశారు.. ఎవరన్నా ఉంటే రండి... మా అమ్మని చంపేస్తున్నారూ అంటూ కేకలు వేశారు. గట్టిగా అరిచారు. అది విన్న స్థానికులు, చుట్టుపక్కల వారు ఏం జరిగిందని ఒక్కసారిగా షాక్‌కు గురై వెంటనే తేరుకొని పరుగులు తీశారు. తీరా చూసే సరికి కత్తితో దాడి చేస్తున్న మహిళను చూసి ఆపేందుకు ప్రయత్నించారు. వారిపై కూడా సదరు మహిళ తిరగబడటంతో వారంతా ఒక్కటయ్యారు. దీంతో దాడికి పాల్పడిన మహిళ తప్పించుకొని పారిపోయింది... చుంచుపల్లి మండలంలోని రుద్రంపూర్ పంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో గురువారం మధ్యాహ్నం ఈ సంఘటన చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... రుద్రంపూర్‌లో నివాసం ఉంటున్న శిరీష తన ఇద్దరు పిల్లలతో ఇంట్లో ఉన్న సమయంలో ఎదురుగడ్డకు చెందిన మరో మహిళ పావని ముఖానికి మాస్క్ కట్టుకొని ఇంట్లోకి చొరబడి కత్తితో దాడికి పాల్పడింది. ఇది చూసిన పిల్లలు కేకలు వేయడంతో పక్కింట్లో ఉన్న ప్రదీప్, మిగతా మహిళలు అందరూ రావడంతో మహిళ వారిపై కూడా దాడికి ప్రయత్నించి పారిపోయింది. ఈ క్రమంలో కత్తిని అక్కడే వదిలి వెళ్లిపోయింది. తీవ్ర గాయాలై రక్తస్రావంలో ఉన్న శిరీషను స్థానికులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులకు సమాచారం అందించారు. టూటౌన్ పోలీసులు అక్కడికి చేరుకొని విచారణ చేపట్టారు. శిరీషకు తలపై, మెడపై మొత్తం 54 కుట్లు పడ్డాయని వైద్యులు తెలిపారు. అయితే దాడికి పాల్పడిన పావని పరారీలో ఉంది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అసలు పావనికి, శిరీషకు మధ్య వివాదం ఏంటో తెలియాల్సి ఉంది.

## కరివేద వరి సాగుపై అవగాహన

*కామేపల్లి, జూలై 4 ప్రభాతవార్త:*

వ్యవసాయ శాఖ, పీపే ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కామేపల్లి రైతు వేదికలో రైతులకు నేరుగా విత్తే కరివేద వరి సాగు పద్ధతి పై ప్రత్యేక

సమావేశం గురువారం నిర్వహించారు. కలుపు యాజమాన్యం, కలుపు మందుల వాడకం, ఎరువుల వాడకం పై శాస్త్రవేత్త రవికుమార్ రైతులకు వివరించి అవగాహన కల్పించి

చైతన్యపరిచారు. ఈ సందర్భంగా రైతులకు పలు సలహాలు, సూచనలు కూడా చేశారు. దమ్ము చేయకుండా నేరుగా విత్తే వరి సాగు విధానంలో తొలకరి వర్షాలతో మొలకెత్తిన గత సీజన్ వరి విత్తనాలను భూమిలో దుక్కి చేసుకోవాలని సరైన దుక్కులు చేసుకొని ఎకరాకు 10 నుంచి 12కిలోల విత్తనం చల్లుకోవాలని, విత్తిన 48గంటల లోపు పెండి మిథాలిన్ 1.2లీటర్ల కలుపు మందును 200లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని కోరారు. అదే విధంగా సాధారణంగా వానకాలం వర్షాలు వరి పంటకు సరిపోతాయి. కానీ వారం రోజులు కన్నా ఎక్కువ మెట్ట ఉంటే నీటి తడులు ఇవ్వాల్సి ఉంటుందని, కలుపు 2 నుంచి 4ఆకు దశలో ఉన్నప్పుడు ట్రయాఫోమెన్+ఇథాక్సి సల్ఫోరాన్ 90గ్రాములు లేదా పెనాక్సులం+సైహలోపాస్ బ్యూటైల్ 800మిల్లీ లీటర్లు ఎకరాకు పిచికారి చేసుకోవాలని, పిలకదశ నుంచి పొట్ట దశ వరకు ఒక ఇంచు, గింజ గట్టిపడే వరకు 2ఇంచుల నీరు నిలువగెట్టాలని అన్నారు.

- ఈ విధానం వల్ల ప్రయోజనాలు....

వానాకాలం వర్షాలను సద్వినియోగం చేసుకుని సకాలంలో వరిని విత్తుకోవడం ద్వారా యాసంగిలో ఆరుతడుల పంటలు సాగు చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందని, నారుమడి తయారీ ఖర్చు నాటు ఖర్చు, విత్తనం ఖర్చు, నీటి ఖర్చు, కూలీల ఖర్చు తగ్గించి ఎకరాకు రూ.7వేలు వరకు ఆదా చేసుకోవచ్చని, నేరుగా విత్తు కున్నప్పుడు వరి వారం నుంచి 10రోజులు ముందుగా కోతకు వస్తుంది.

## నేరాలు-దారుణాలు

## గాయపడిన కార్మికుడికి ఆర్థికసాయం

*కొత్తగూడెం సింగరేణి, జూలై4 - ప్రభాతవార్త:*

ప్రమాదంలో గాయపడిన కార్మికుడికి సహా ఉద్యోగులు ఆర్థికసాయాన్ని అందించారు. సింగరేణి కార్పొరేట్ సివిల్ విభాగంలో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తున్న మాలోత్ శంకర్ తన ఇంటివద్ద కిందపడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. గురువారం ఆయనను పరామర్శించిన సివిల్ డిపార్టుమెంట్ అధికారులు, ఉద్యోగులు వారు సేకరించిన రూ.23,400 ఆర్థికసాయాన్ని డీజీఎం పి.రాజశేఖర్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ ప్రధాన కార్యదర్శి ఎస్‌వీ.రమణమూర్తి, పిట్ సెక్రటరీలు, అధికారులు, పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన టీచర్‌కు ఘనంగా సన్మానం



*లక్ష్మీదేవిపల్లి, జూలై 4 - ప్రభాతవార్త:*

మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్‌కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సీనియర్ ఎస్‌జీటీ టీచర్‌గా పనిచేస్తూ పదోన్నతి పొందిన టేకులపల్లి మండలం బొమ్మనరపల్లి పాఠశాలకు హెచ్‌ఎంగా నియమితులైన మేకల జ్యోతిరాణిని ఘనంగా సన్మానించారు. ఆమె సేవలను కొనియాడారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, పుర ప్రముఖులు అందరూ కలిసి శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మేరెడ్డి వసంత, బీఎస్ఎన్ఎల్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సుభాష్, విద్యాశాఖ అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ నాగరాజశేఖర్, ఎంఈవో జుంకీలాల్, విద్యాశాఖ మండల నోడల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, బీఎస్ఎన్ఎల్ డీఈ సక్రాం, సూపరింటెండెంట్ శివరాంజీ, శ్రీనగర్‌కాలనీ మాజీ సర్పంచ్ పూనెం నాగేశ్వరరావు, మాజీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటోలో తరలిస్తున్న 5 క్వింటాల నల్ల బెల్లం స్వాధీనం



*కరకగూడెం, ప్రభాతవార్త:*

కరకగూడెం మండలంలో గురువారం స్థానిక పోలీసులు సారా తయారీకి తీసుక వెళుతున్న నల్ల బెల్లాన్ని స్వాదీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేశారు. ఎస్ఐ ఏ రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి ములుగు జిల్లా మేడారం నుంచి రెండు ఆటోలలో నల్లబెల్లం తరలిస్తున్నట్లు విశ్వసనియ సమాచారం మేరకు సీతారాంపురం గ్రామ సమీపంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఏడుళ్ల బయ్యారం వైపు వెళుతున్న ఆటోను పరిశీలించగా 5 క్వింటాల నల్ల బెల్లం ఉన్నట్లు గుర్తించారు. ఆటోను స్టేషన్‌కు తరలించి రూ.25000 విలువగల నల్ల బెల్లాన్ని స్వాదీనం చేసి. ఆటో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.




## వ్యక్తి ఆత్మహత్యాయత్నం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని ఎం.కాశీనగరం గ్రామానికి చెందిన చింతం ఎబినైజర్ అనే వ్యక్తి గురువారం గడ్డి మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎం.కాశీనగరం గ్రామానికి చెందిన ఎబినైజర్, అతని భార్య సలోమికు కుటుంబ కలహాలు రావడంతో గత ఆరు నెలల క్రితం సలోమి తన పుట్టింటికి చర్ల మండలం వెళ్ళింది. తిరిగి గురువారం ఎం.కాశీనగరం గ్రామానికి రాగా .. భర్త ఎబినైజర్ మరలా ఎందుకు వచ్చావు అంటూ ఆమెను దుర్భాషలాడుతూ దాడి చేశాడంటూ సలోమి దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో విచారణ నిమిత్తం ఎబినైజర్‌ను దుమ్ముగూడెం పోలీసులు స్టేషన్‌కు పిలిపించారు. పోలీసు స్టేషన్‌లో తరువాత పిలుస్తాం కూర్చోమని సిబ్బంది చెప్పగా భయంతో స్టేషన్ బయటకు వచ్చి తనతో తీసుకువచ్చిన గడ్డి మందును సేవించాడు. దీంతో పోలీసులు అతనిని హుటాహుటిన దుమ్ముగూడెం పీహెచ్‌సీకు తరలించి ప్రాథమిక చికిత్సల అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 ద్వారా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. జరిగిన సంఘటనపై దుమ్ముగూడెం ఎస్సై కేశవరావు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



జూలై 07వ తేదీన జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలని ఆ సంఘం నాయకుడు అలవాల రాజా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం, ఆ సంఘం సీనియర్ నాయకుడు కొప్పుల తిరుపతి మాదిగ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అలవాల రాజా పాల్గొని మాట్లాడుతూ .. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామగ్రామాన జూలై 07వ తేదీన జాతి ఆత్మగౌరవ పతాకాలను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద వర్గాల పక్షాన నిలబడి ఉద్యమం చేస్తున్న సంఘం కేవలం ఎమ్మార్పీఎస్ మాత్రమేనని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకురాలు మేకల లత, నాయకులు కొప్పుల మల్లూరు, దమ్మక్క, కొచ్చర్ల కుమార్, కొప్పుల నాగమణి, కనుకు వెంకటరామయ్య, కనుకు ముత్తయ్య, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిబ్బంది క్వార్టర్‌లు ప్రారంభించిన సీసీఎఫ్ భీమానాయక్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న అటవీ రేంజ్ కార్యాలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన సిబ్బంది క్వార్టర్లను సీసీఎఫ్ భీమా నాయక్ గురువారం ప్రారంభించారు. దుమ్ముగూడెం అటవీ రేంజ్ కార్యాలయ ఆవరణలో డీఆర్‌వో, సిబ్బంది క్వార్టర్స్‌లను ఇటీవల నూతనంగా నిర్మించారు. క్వార్టర్ల ప్రారంభోత్సవం అనంతరం రేంజ్ కార్యాలయంలోని సిబ్బందికి తగు సూచనలు, సలహాలను ఇచ్చారు. అనంతరం దుమ్ముగూడెం గోదావరి నది వద్ద ఉన్న మినీ హైడ్రాలిక్ ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టు ప్రతినిధులతో ప్రాజెక్టు యొక్క పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో కృష్ణగౌడ్, ఎఫ్‌ఆర్‌వో కనకమ్మ, ఏఆర్‌వో శోభన్, పలువురు రేంజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న అరుణాచల క్షేత్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామంలో వెలసి ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచలం ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు గురువారం నోట్‌పుస్తకాలను, పెన్సిళ్లను, పెన్నులను అందించారు. విద్యానుగ్రహం కింద మండలంలో చదువుతున్న పేద విద్యార్థులకు సహాయం చేయుట కొరకు ప్రతి సంవత్సరం ఈ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మండలంలోని 150 మంది విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను అందించారు.

## అల్లూరి సీతారామరాజుకు బీఏఎస్ ఘననివాళి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని గురువారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు ఉన్నటువంటి అల్లూరి సీతారామరాజు విగ్రహానికి భద్రాచలం ఆదివాసీ సమితి సభ్యులు పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. సంఘ అధ్యక్ష, కార్యదర్శులు పూనెం కృష్ణదొర, అడ్వకేట్ పాయం రవివర్మ, సీనియర్ నాయకులు, ముఖ్య సలహాదారులు కుంజా ధర్మా, పూనెం వీరభద్రం, జాతీయ ఆదివాసీ తెగల సమన్వయకర్త సోయం కన్నారాజు, భద్రాచలం మాజీ ఎంపీపీ గొంది బాలయ్య, న్యాయవాది పడిసిరి శ్రీనివాసరావు, సభ్యులు ఇర్ప శ్రీను, పూనెం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.తెల్లం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారులకు గురువారం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు చేతులమీదుగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీ.టీ, ఆర్.ఐ నరసింహారావు, మండల నాయకులు రత్నం రమాకాంత్, కొండిశెట్టి కృష్ణమూర్తి, పెద్దినేని శ్రీనివాస్, నర్రా రాము, మామిడి పుల్లారావు, భీమవరపు వెంకటరెడ్డి, చేగొండి శ్రీనివాస్, చింతాడి రామకృష్ణ, గోపి, యూత్ నాయకులు గాడి విజయ్, పుల్లగిరి నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## రియాన్సిక కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.తెల్లం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం సుభాష్‌నగర్ కాలనీలో తలలో పెన్ను గుచ్చుకుని ఖమ్మం హాస్పిటల్లో చికిత్స పొందుతూ మరణించిన రియాన్సిక కుటుంబసభ్యులను గురువారం స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు పరామర్శించారు. వారికి ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు. భగవంతుడు మనోధైర్యాన్ని చేకూర్చాలని ఆకాంక్షించారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట నాయకులు నర్రా రాము, కాసింబి, తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్యకు సీపీయం ఘననివాళి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక బండారు చంద్రరావు భవన్‌లో సీపీయం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘననివాళులు అర్పించారు. ముందుగా చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు బీ.జే.ఎల్.పీ.దాను పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గడ్డం స్వామి మాట్లాడుతూ .. భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టులు సాగించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో రాజాకార్ల సైన్యాన్ని ఎదురొడ్డి తన ప్రాణాలు అర్పించిన మొట్ట మొదటి వీరుడు అమరజీవి కామ్రేడ్ దొడ్డి కొమురయ్య అన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజా పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు నకిరికంటి నాగరాజు, జీ.లక్ష్మీకాంత్, సీనియర్ నాయకులు మురళీకృష్ణ, ముత్తయ్య, కొనసారవి, మడకం సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతు సంఘం మహాసభ విజయవంతం చేయండి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) సీపీఐ అనుబంధ రైతు సంఘం భద్రాద్రికొత్తగూడెం జిల్లా రెండవ మహాసభను విజయవంతం చేయాలని సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రావులపల్లి రవికుమార్ పిలుపునిచ్చారు. మహాసభల విజయవంతం కోసం గురువారం దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామాల్లో సీపీఐ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా రావులపల్లి రవికుమార్ కార్యకర్తలతో మాట్లాడుతూ .. ఈ నెల 8వ తేదీన దుమ్ముగూడెం మండలం గంగోలు గ్రామంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఈ సమావేశానికి సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్‌పాషా, రాష్ట్ర కమిటీ సభ్యుడు బొల్లోజు అయోధ్య, పలువురు నేతలు హాజరు కానున్నారని ఏఐకేఎస్ కార్యకర్తలు, సీపీఐ కార్యకర్తలు అధిక సంఖ్యలో మహాసభలకు హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు దుమ్ముగూడెం సొసైటీ అధ్యక్షుడు కిలిమి ఎల్లారెడ్డి, బొల్లోజు వేణు, తాటిపూడి రమేష్, కొర్సా రమేష్, పాయం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం ఇంచార్జ్ ఎంపీడీవో ముత్యాలరావు బాధ్యతలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం ఇంచార్జ్ ఎంపీడీవోగా ఎంపీవోగా పనిచేస్తున్న జీ.ముత్యాలరావు బాధ్యతలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవోగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ముత్యాలరావుకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్పీఎఫ్ హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన శ్రీను

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఎస్పీఎఫ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న గుంజా శ్రీను గురువారం హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు. పాల్వంచ కేటీపీఎస్‌లోని ఎస్పీఎఫ్ డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ అప్పాజీ ఇందుకు సంబంధించిన బాధ్యతలను అప్పగించారు. కాగా శ్రీను మణుగూరు బీటీపీఎస్‌లో ఎస్పీఎఫ్ హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించనున్నారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి సన్నిధిలో ఉద్యోగం నిర్వర్తించి అనేక విశేష సేవలందించి పదోన్నతి పొందడం పట్ల శ్రీనును ఎస్పీఎఫ్ సిబ్బంది, దేవస్థాన అధికారులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సంపూర్ణత అభియాన్‌కు స్ఫూర్తిగా నిలవాలి: కలెక్టర్



*కొత్తగూడెం , జూలై4 - ప్రభాతవార్త:*
మారుమూల ప్రాంతాల్లో జీవన ప్రమాణాల అభివృద్ధికి ఉద్దేశించి సంపూర్ణత అభియాన్‌లో జిల్లాను ఇతర జిల్లాలకు స్ఫూర్తిగా నిలపాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఆకాంక్షిత జిల్లాల్లో ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ - ఆస్పిరేషనల్ మండల్ కార్యక్రమంలో నిర్వహిస్తున్న సంపూర్ణత అభియాన్ పురోగతిపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతు సంపూర్ణత అభియాన్‌లో పేర్కొన్న అన్ని సూచికలను సంపూర్ణంగా సాధించి, ఇతర జిల్లాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని అధికారులకు సూచించారు. పోషకాహారలోపం ఉన్న బాలబాలికలను గుర్తించి వీహెచ్ఎస్ విలేజ్, హెల్త్‌శానిటేషన్, న్యూట్రీషన్ కమిటీల పర్యవేక్షణలో పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. గర్భిణీ మహిళలకు అంగన్‌వాడి కేంద్రాల్లో పోషకాహారాన్ని అందించాలన్నారు. అన్ని పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాల్లో మునగ, వెలగ, కరివేపాకు, ఉసిరి మొక్కలను నాటాలన్నారు. అన్ని పాఠశాలల్లో డిజిటల్ లెర్నింగ్ వసతులను కల్పించాలని విద్యాశాఖ జిల్లా అధికారులను ఆదేశించారు. రైతులు మునగతో పాటు ప్రత్యామ్నాయంగా కూరగాయల పంటలను పండిస్తే ఆర్థిక అభివృద్ధిని సాధించవచ్చన్నారు. అంగన్‌వాడి కేంద్రాల్లో వాష్‌రూంల నిర్మాణానికి ప్రయోగాత్మకంగా మూడు మండలాల్లో మోడల్ వాష్‌రూంల నిర్మాణాలను చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమ ప్రారంభంలో మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడి కేంద్రాలు అందిస్తున్న సేవలను వివిధ రకాల కళాత్మక రూపాల్లో వివరించే స్టాల్స్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, సీపీవో శ్రీనివాసరావు, మహిళా శిశు సంక్షేమాధకారి విజేత, వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరాచారి, అంగన్‌వాడి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిర్మాణాల్లో నాణ్యత, ఆధునికత కనిపించాలి : డైరెక్టర్ ఎన్‌వీకే శ్రీనివాస్





*కొత్తగూడెం సింగరేణి, ప్రభాతవార్త:*
నూతన భవన నిర్మాణాలు నాణ్యత, ఆధునికత ఉట్టిపడేలా తీర్చిదిద్దాలని సింగరేణి డైరెక్టర్ పా అండ్ ఆపరేషన్స్ ఎన్‌వీకే శ్రీనివాస్ సూచించారు. గురువారం కొత్తగూడెం, 3ఇంక్లైన్, రుద్రంపూర్ ఏరియాల్లో ఆయన పర్యటించారు. వీకేఓసీ ఉపరితలగని విస్తరణలో ఇళ్లను కోల్పోతున్న రుద్రంపూర్, ఎస్ఆర్‌టీ, వనమా నగర్, మాయబజార్ ఏరియా వాసులకు కొత్తగూడెం గంగాబిసేన్ బస్తీలో నూతనంగా నిర్మిస్తున్న పునరావాస కాలనీలోని నిర్మాణాలను ఆయన పరిశీలించారు. కాలనీలో విద్యుత్, నీరు, డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తిచేసి స్థలాలను పొందినవారికి అందజేయాలన్నారు. అంతర్గత రోడ్లుకు ఇరువైపుల మొక్కలను నాటాలని సూచించారు. బొగ్గు రవాణాకు మాయబజార్ ఏరియాలో నూతనంగా నిర్మిస్తున్న కోల్‌హ్యాండ్లింగ్ ప్లాంట్ (సీహెచ్‌పీ), రైల్వే స్లైడింగ్ ప్రదేశాన్ని డైరెక్టర్ పరిశీలించారు. కార్మికుల సంక్షేమానికి గౌతంపూర్, 3ఇంక్లైన్ ఏరియాల్లో నిర్మిస్తున్న 353 వసతిగృహాలు (ఎండీ -210, ఎంసీ -60, ఎంబీ -48, ఎంఎ -28 ఎంఎ (ఇండిపెండెంట్)- 6, జీఎం బంగ్లా -1 నిర్మాణ పనులను పరిశీలించారు. వసతిగృహాల్లో ఆధునాతన సదుపాయాలను కల్పించాలన్నారు. కాలనీల్లో సౌరవిద్యుత్ దీపాలను ఏర్పాటు చేసి, మొక్కలతో గ్రీన్ టౌన్‌షిప్‌గా తీర్చిదిద్దాలన్నారు. 3ఇంక్లైన్‌లోని జీఎం నూతన కార్యాలయ భవన నిర్మాణాన్ని పరిశీలించి త్వరగా నూతన కార్యాలయానికి మారాలన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం శాలెంరాజు, జీఎం(సివిల్) టి.సూర్యనారాయణ, ఏజీఎం రామకృష్ణ, వీకేఓసీ పీవో రమేశ్, డీజీఎం సూర్యనారాయణ, డీజీఎం (సర్వే) సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుక ఎందుకు మూగబోయింది.?
## - మంత్రి పదవి కోసమేనా..!!



*లక్ష్మీదేవిపల్లి, జూలై 4 - ప్రభాతవార్త:*
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక తానేనని చెప్పి గెలిచిన తర్వాత ఆ చింతపండు గొంతు ఎందుకు ఆరిపోయిందని, ఎందుకు మూగబోయిందని బీఆర్ఎస్ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ లావుడ్యా పూర్ణ ప్రశ్నించారు. ఆశా వర్కర్ల జీతాలు రావడం లేదు, హోం గార్డుల జీతాలు రావడం లేదు, సీఎం 15 శాఖలు తన వద్దే ఉంచుకున్నాడు, పథకాలు పడుకున్నాయి... హైదరాబాద్ టూ ఢిల్లీ ప్రయాణం సాగుతుంది... రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తంగా మారింది అయినా ఆ గొంతుకు ఎందుకు విప్పడం లేదని అన్నారు. రైతుబందు రావట్లేదు, కరెంట్ కష్టాలు, ఇంకా చెప్పకుంటూ పోతే చాలా సమస్యలు ఉన్నాయని, గుట్కా వీరుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కూడా పండుకున్నాడా.. ప్రశ్నించే గొంతుక అని చెప్పుకుంటున్నాడే కానీ ఇప్పుడు ఆ గొంతుక ఎటుపోయిందని ఆయన నిలదీశారు.

## బొగ్గుగనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసనలు

*రుద్రంపూర్, జూలై 4 - ప్రభాతవార్త:*



సింగరేణిలో వేలం ద్వారా బొగ్గు బ్లాకులు ప్రైవేట్‌పరం చేస్తున్న కారణంగా డిమాండ్ల సాధనలో భాగంగా ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో గురువారం సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో నిరసన, ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయం ఎదుట జరిగిన ధర్నాలో ఎండీ రజాక్ మాట్లాడుతూ.... తెలంగాణలో ఉన్న బొగ్గు బ్లాక్‌లను సింగరేణికే అప్పగించాలని, 2015 ఎంఎండీఆర్ చట్టంలో పొందుపర్చిన 17ఏ ప్రకారం ప్రభుత్వ రంగ సంస్థలకే బొగ్గు గనులను ఇవ్వాలని, సింగరేణిలో ప్రైవేటీకరణను నిలిపివేయాలని, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన బొగ్గు బ్లాక్‌ల వేలం పాటలో పొందుపర్చిన మంచిర్యాల జిల్లాలోని శ్రావణ్‌పల్లి బ్లాక్‌ను సింగరేణికే అప్పగించాలని అన్నారు. అనంతరం ఏరియా జీఎంకు వినతి పత్రం ఇచ్చారు.

## భద్రాచలం అస్తిత్వాన్ని కాపాడాలి

*కొత్తగూడెం, జూలై 4 - ప్రభాతవార్త:*



దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం ప్రాంత అస్తిత్వాన్ని కాపాడే బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని, అభివృద్ధికి ఆటంకంగా మారిన విభజనపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా డిమాండ్ చేశారు. ఆంధ్రలో విలనం చేసిన కన్నాయిగూడెం, ఎటపాక, పిచ్చుకంపాడు, పురుషోత్తమ పట్నం, గుండాల పంచాయతీలను తిరిగి తెలంగాణ రాష్ట్రంలో విలీనం చేయాలనే అంశంపై గురువారం మాట్లాడారు. కొత్తగూడెం జిల్లాలో కొనసాగాల్సిన ఐదు పంచాయతీలను విడదీసి తీరని అన్యాయం చేశారన్నారు. తెలంగాణ సాంస్కతి, సాంప్రదాయాల్లో ముడిపడి ఉన్న ఈ ప్రాంత ప్రజలను ఏకపక్షంగా వేరుచేసి భద్రాచలం డివిజన్‌ను మూడు మండలాలకే పరిమితం చేశారన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రోశయ్య జయంతి



*పాల్వంచ, జూలై 4 - ప్రభాతవార్త:*
ఆర్యవైశ్య ముద్దుబిడ్డ బహుబాషా కోవిధుడు, అపర చాణిక్యుడు కొణిజేటి రోశయ్య జయంతిని నిర్వహించారు. పాల్వంచ ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షుడు తాటికొండ సురేష్ పాన్‌షాప్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చలువాది ప్రకాష్, పెండ్యాల రోజా లక్ష్మీ, తాటికొండ సురేష్, ఉప్పల వెంకటేశ్వర్లు, తాటికొండ స్వప్న, వంకధార ఇందిరా, శ్రీనివాస్, గుబ్బ దుర్గ, గర్రె శివ తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ప్రతిభచాటిన విద్యార్థులకు కలెక్టర్ ప్రశంసలు



*కొత్తగూడెం కలెక్టరేట్, జూలై4 - ప్రభాతవార్త:*
వ్యాసరచన పోటీలో ప్రతిభను చాటిన విద్యార్థులను కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అభినందించారు. పోషకాహారం - విద్యార్థులపై ప్రభావం అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో ప్రతిభను చాటిన కొత్తగూడెంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విద్యాచందన, వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*కొత్తగూడెం, జూలై 4 - ప్రభాతవార్త:*
విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మద్యాహ్నాం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏడీఈ హేమచంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. బర్మాక్యాంప్, బాబూక్యాంప్, బర్లిపిట్, సన్యాసిబస్తీ, మధురబస్తీ, బస్టాండ్ ఏరియాల్లో విద్యుత్‌సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## కొమరయ్య పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం



*కొత్తగూడెం, జూలై 4 - ప్రభాతవార్త:*
భూస్వామ్య, దోపిడీ వ్యవస్థకు పెత్తందారి ఏకస్వామ్య పోకడలకు వ్యతిరేకంగా దొడ్డి కొమరయ్య చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం అని, ఆయన అమరత్వం విముక్తి పోరాటాలకు ప్రేరణగా నిలుస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతిని సీపీఐ ప్రజా సంఘాల ఆద్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి సాబీర్‌పాషా పూలమాల వేసి నివాళులర్పించారు. సామాన్య కుటుంబానికి చెందిన రెండు పదుల వయస్సులో నాటి జాం దురాగతాలకు, దొరల అరాచకాలకు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటంలో తెలంగాణ గడనడపై ఒరిగిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని అన్నారు. ఈ కార్యమ్రంలో జక్కుల రాములు, పోగుల కోటేశ్వరరావు, తాళ్ల వెంకటేశ్వరరావు, ముక్కెర మురళి, కొచ్చర్ల జోసెఫ్, నదీం, రాకేష్, రజినికుమార్, రవి పాల్గొన్నారు.

## ఏరియాను సందర్శించిన జీఎం సీహెచ్‌పీ

*రుద్రంపూర్, జూలై 4 - ప్రభాతవార్త:*
నూతనంగా పదోన్నతి పొంది బదిలీపై వచ్చిన జీఎం సీహెచ్‌పీ తిరుమలరావును ఏరియా జీఎం శాలెంరాజు సాదరంగా ఆహ్వానం పలికారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించి సన్మానించారు. సీహెచ్‌పీల పనితీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎంతో పాటు ఎస్‌వోటు జీఎం ఎంజీవీ కోటిరెడ్డి, ఏజీఎం దుర్గాప్రసాద్, ప్రాజెక్టు ఆఫీసర్ జీకేవోసీ ఎం.శ్రీరమేష్, డీజీఎం సర్వే సదానందం, ఎస్ఈ బి.మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీ స్థాయిసంఘాల సమావేశం

**- ప్రాదేశిక నియోజకవర్గాల్లో సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి**

**- జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు**



కొత్తగూడెం, జూలై 4 - (ప్రభాతవార్త): జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జెడ్పీ స్థాయిసంఘాల సమావేశాన్ని జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. జెడ్పీ సీఈవో, జెడ్పీటీసీలు, ప్రభుత్వ శాఖల అధికారులు హాజరయ్యారు. జిల్లాలోని శాఖల పనితీరు, అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారంలో సాధించిన పురోగతి, సంబంధిత శాఖల అధికారులు వారి నివేదికలను చదివి వినిపించారు. జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు వారి ప్రాదేశిక నియోజకవర్గంలో సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. వర్షాకాలంలో జనావాసాల్లో చెతనత పెరగకుండా, డ్రైనేజీలు శుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా డ్రైనేజీల్లో, మురికినీళ్ల గుంటల్లో బ్లీచింగ్ చల్లించాలని జిల్లా పంచాయతీ అధికారికి తెలిపారు. ముఖ్యంగా వరద ముంపు మండలాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

## విధుల్లో చేరిన ఎంపీడీవో లలితకుమారి



కొత్తగూడెం, జూలై 4 - (ప్రభాతవార్త): మెదక్ జిల్లా నుంచి మన జిల్లాకు బదిలీపై వచ్చి దుమ్ముగూడెం ఎంపీడీవోగా లలితకుమారిని నియమించారు. అదే విధంగా డిప్యుటేషన్‌పై జిల్లా పరిషత్ కార్యాలయానికి కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం ఆ ఉత్తర్వుల కాపీని జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు చేతుల మీదుగా ఆమె అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో ప్రసూనరాణి, కార్యాలయం సూపరింటెండెంట్ అరుణ, బి.శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## తెలుగు పద్మాలు పద్మ అవార్డు గ్రహీతల పరిచయాల ధారావాహిక

కొత్తగూడెం, జూలై 4 - (ప్రభాతవార్త): ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ప్రజా ప్రసార సేవలో భాగంగా 75వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా తెలుగు పద్మాలు శీర్షికతో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రసారం చేస్తుంది. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించి భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మక పద్మ పురస్కారాలు అందుకున్న ప్రముఖుల పరిచయ కార్యక్రమాలతో కూర్చిన ధారావాహిక తెలుగు పద్మాలు ఈ నెల 5వ తేదీ శుక్రవారం నుంచి ప్రతీ రోజు ఉదయం 10 గంటలకు ప్రసారం అవుతుందని, ఉభయ రాష్ట్రాల్లోని అన్ని ఆకాశవాణి కేంద్రాల నుంచి వినవచ్చని అధికారులు తెలిపారు. నిర్వహణ మదపల్లి దక్షిణామూర్తి, పర్యవేక్షణ అవధానుల శ్రీహరి, హైదరాబాద్ స్టేషన్ డైరెక్టర్ విష్ణు భట్ల ఉదయశంకర్ ఆధ్వర్యంలో ప్రసారం అవుతుందని కొత్తగూడెం ఆకాశవాణి కేంద్రం హెడ్ బైరి శ్రీనివాసన్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రేగళ్ల పీహెచ్‌సీని సందర్శించిన వైద్యుల బృందం



కొత్తగూడెం, జూలై 4 - (ప్రభాతవార్త): డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్‌నాయక్ ఆదేశానుసారం ఎంసీహెచ్ పీవో, పీసీపీఎన్‌డీటీ డాక్టర్ చైతన్య బృందం రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఇండిజినియస్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ గట్టుమల్లను గురువారం సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. పీహెచ్‌సీలో ప్రసూతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ నెలా కాన్పులను నిర్వహించి నార్మల్ డెలివరీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గట్టుమల్లలో ఎఫ్ ఫార్మ్ ఆడిట్ నిర్వహించారు. పీసీపీఎన్‌డీటీ యాక్టు 1994 ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరం అని అన్నారు. ప్రతీ నెలా ఎఫ్‌ఫార్మ్ అన్‌లైన్ చేసి ఐదో తేదీ లోపు దానిని డీఎంహెచ్‌వో కార్యాలయంలో సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో ఎండీ ఫైజ్ మొహియిద్దీన్, హెల్త్ ఎడ్యుకేటర్ విజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నేడు రిలే నిరాహార దీక్ష

కొత్తగూడెం, జూలై 4 - (ప్రభాతవార్త): తెలంగాణలో బొగ్గుగనుల వేలంపాటను, ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ హెడ్డాఫీస్ ఎదుట శుక్రవారం ఒకరోజు రిలే నిరాహార దీక్ష నిర్వహించనున్నారు. సింగరేణి కాలరీస్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగే ఈ రిలేనిరాహార దీక్షకు మద్దతుగా కేంద్ర కమిటీ సభ్యులు, 11 ఏరియాల ఉపాధ్యక్షులు, బ్రాంచి సెక్రటరీలు కూడా హాజరుకావాలని అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వరరావు ఒక ప్రకటనలో కోరారు.

## సింగరేణిని ప్రైవేట్‌పరం కానివ్వం..

**- ప్రైవేటీకరణ ఆపకుంటే ఉద్యమాలు ఉధృతం చేస్తాం**

**- బొగ్గు బ్లాక్‌ల వేలంపాటను నిరసిస్తూ హెడ్డాఫీస్ ఎదుట ధర్నా**



కొత్తగూడెం, జూలై 4 - (ప్రభాతవార్త): సింగరేణి సంస్థతో పాటు బొగ్గు గనులను ప్రైవేట్ పరం చేయాలని, బొగ్గు బ్లాక్‌లను ప్రైవేట్ కంపెనీలను అమ్మేందుకు మోదీ ప్రయత్నం చేస్తున్నారని, వెంటనే బొగ్గుబ్లాక్‌లను వేలంను విరమించుకొని సింగరేణికి బొగ్గు బ్లాక్‌లను కేటాయించాలని ఐఎన్‌టీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం సింగరేణి హెడ్డాఫీస్ ఎదుట ధర్నా చేశారు. కార్పోరేట్ ఉపాధ్యక్షుడు పితాంబర రావు, ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, త్యాగరాజన్‌లు పాల్గొని మాట్లాడుతూ... బొగ్గుబ్లాక్‌లను వేలం వేసే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని,దానిని ఆపాలని డిమాండ్ చేశారు. అనవసరమైతే అన్ని కార్మిక సంఘాలతో, రాజకీయా పార్టీను కలుపుకొని కార్యాచరణ రూపొందిస్తామని, కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించాచు. 120 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి బొగ్గు తవ్వకాల్లో ప్రావీణ్యత ఉందని, గత 25 సంవత్సరాలుగా లాభాలు గడిస్తుందని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏ స్థాయిలో అయితే ఉద్యమం చేశామో అంతకంటే ఎక్కువ స్థాయిలో పోరాటం చేసి సింగరేణిని కాపాడుకుంటామని అన్నారు. అనంతరం జీఎం పర్సనల్ దీక్షితులుకు వినతి పత్రం అందించారు. జలీల్ ఖాన్, చిలక రాజయ్య, గోపు కుమారస్వామి, ఎండీ సత్తార్‌పాషా, మోహన్‌రెడ్డి, బట్టి విక్రమార్క, క్రాంతికుమార్, నాగిరెడ్డి, మధుసూదన్‌రావు, అశోక్, విప్లవరెడ్డి, ఐమన్, జల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురైన క్రీడాస్థలాన్ని కాపాడాలి

గార్ల, జూలై4 (ప్రభాతవార్త): మండల కేంద్రంలోని ఆక్రమణకు గురైన క్రీడా స్థలాన్ని సమగ్రంగా సర్వే జరిపి కబ్జా నుండి కాపాడి క్రీడాకారులకు కేటాయించాలని ఎంపిపి భట్టు నాగరాజు రెవిన్యూ అధికారులను కోరారు. గురువారం మండల కేంద్రంలోని క్రీడాకారుల సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ రవీందర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు స్థానిక డిగ్రీకళాశాల సమీపంలోని ప్రభుత్వభూమిని కొందరు ఆక్రమించుకోవడంతో క్రీడాకారులకు క్రీడామైదానం లేక అవస్థలు పడుతున్నారని, అన్నిరకాల క్రీడలలో యువత ముందుంటున్నారని, జాతీయ, రాష్ట్రస్థాయిలో క్రీడలలో ప్రతిభచూపుటకు క్రీడామైదానం తప్పనిసరి అని సూచించారు. కబ్జాకు గురైన ప్రభుత్వభూమిని సమగ్రంగా సర్వేలు జరిపించి క్రీడాస్థలాన్ని కాపాడాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు భూక్య నాగేశ్వరావు, శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్, క్రీడాకారులు శ్రీకాంత్, శ్రీను, నవనీత్, నగేష్, వంశీ, రాకేష్, సాయి, తదితరులున్నారు.




### పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ

## ఇందిరాగాంధీ విగ్రహ పునర్నిర్మాణానికి సహకరించండి: కొత్వాల



పాల్వంచ టౌన్, జూలై 4 - (ప్రభాతవార్త): స్థానిక దమ్మపేట సెంటర్‌లోని రోడ్డ విస్తరణలో భాగంగా తొలగించిన మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహాన్ని విస్తరణ అనంతరం తిరిగి ప్రతిష్టించేలా సహకరించాలని మున్సిపల్ కమిషనర్ స్వామిని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు గురువారం మున్సిపాలిటీ కార్యాలయంలో కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు బృందం కమిషనర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... పట్టణ అభివృద్ధిలో భాగంగా రోడ్డు మధ్యన ఉన్న ఇందిరాగాంధీ విగ్రహాన్ని తిరిగి ప్రతిష్టించే హామీతో తొలగింపునకు కాంగ్రెస్ కార్యకర్తలు సహకరించాలని, రోడ్డు పనులు పూర్తి అయినవెంటనే వరుస ఎన్నికల వల్ల కోడ్ ఉన్నందున తాము ఆగామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఎర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, కాల్వ భాస్కర్‌రావు, కాపర్తి వెంకటాచారి, గంగుల భువన సుందర్‌రెడ్డి, కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, సమ్మిడి జనార్ధన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## జంట పట్టణాలకు రూ.450 కోట్లతో ఔటర్ రింగ్‌రోడ్డు మంజూరు చారిత్రాత్మకం



పాల్వంచ, జూలై 4 - (ప్రభాతవార్త): కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలకు రూ.450 కోట్లతో ఔటర్ రింగురోడ్డు మంజూరు చేయడం చారిత్రాత్మకం అని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండల పరిధిలోని జగన్నాథపురంలో మండల అధ్యక్షుడు వెంకన్నగౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ... రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆరు గ్యారెంటీల వాగ్దానాలతో ఇప్పటికే ఐదు గ్యారెంటీలు నెరవేర్చారన్నారు. ఇటీవల కొత్తగూడెం నియోజకవర్గంలోని పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి, భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి డయాలసిస్ కేంద్రాలను మంజూరు చేశారన్నారు. ఎమ్మెల్యే కృషితో ఔటర్ రింగురోడ్డు మంజూరు చేసిన సీఎంకు, ఉప ముఖ్యమంత్రి, మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, చౌగాని పాపారావు, కొండం పుల్లయ్య, బాదార్ల జోషి, గందం నర్సింహారావు, కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, పెండ్లి రామిరెడ్డి, చింతకాయల శ్రీను, కామాచారి, బానోత్ బాలాజీ, అనీత, కవిత పాల్గొన్నారు.

# గిరిజన విద్యా వికాసానికి మైండ్‌స్పార్క్ తోడ్పాటునందిస్తుంది

**దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :**
ఐటిడిఏ పరిదిలో ఉన్న ఆశ్రమ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ,వారి ఆధునిక విద్యా వికాసానికి మైండ్‌స్పార్క్ ద్వారా అందించే కంప్యూటర్ విద్య ఎంతగానో తోడ్పాటు నందిస్తుందని తెలంగాణ రాష్ట్ర పిఎన్‌జి ప్రోగ్రాం ప్రాజెక్టు లీడ్ మేఘన ఆకాంక్షించారు. బుధవారం మండలంలోని పెద్దగొల్లగూడెం , చీపురుగూడెం ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులతో కొద్దిసేపు కంప్యూటర్ విద్యాకోర్సులపై ప్రత్యేక అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాల ఉపాధ్యా బృందంతో మాట్లాడారు. కంప్యూటర్ ల్యాబ్ లో అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కంప్యూటర్ విద్యలో మైండ్‌స్పార్క్ ద్వారా విద్యార్థులు మరికొంత ఆసక్తి కనబరుస్తూ పాఠ్యాంశాలలోని కష్టతరమైన అంశాలను అతి సులభంగా నేర్చుకునే అవకాశం ఉందన్నారు. అలాగే ప్రతి రోజు కంప్యూటర్ విద్యా



తరగతులకు క్రమం తప్పకుండా విద్యార్థులు హాజరైనప్పుడు వారిలో చిన్న తరగతులు నుండే కంప్యూటర్ పై పూర్తి స్థాయిలో అవగాహన కలిగే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా గణితం, ఇంగ్లీష్, సైన్స్, తెలుగు సబ్జెక్టులలో విద్యార్థులు తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునన్నారు. ఇందుకు అవసరమైన ఆర్థిక తోడ్పాటును అమేజాన్ , ఎడ్యుకేషనల్ ఇన్సిలేటివ్ స్వచ్ఛంద సంస్థల ద్వారా అందజేయబడుతున్నాయన్నారు. రాష్ట్రంలో గిరిజన విద్యార్థులలో కంప్యూటర్ విద్య పట్ల కోడింగ్ జ్ఞానాన్ని అతి చిన్న వయస్సు నుండే అవగాహన కల్పించాలనేది దీని ప్రధాన ఉద్దేశ్యంగా విద్యార్థులు గమనించాలని కోరారు. రాబోయే తరంలో ఆధునిక యుగంలో అంతా కంప్యూటర్ కు సంబంధించిన ఉద్యోగాలే ఉంటాయి గనుక కంప్యూటర్ విద్య పై ఆసక్తి పెంచుకోవాలని గిరిజన విద్యార్థులకు సూచించారు. ఇందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గిరిజన జిల్లాల్లో ఉన్న ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం హైదరాబాద్ నుండి టీమ్ లీడర్స్ పర్యటిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ప్రోగ్రాం మేనేజర్ వికాస్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆనంద్, ప్రోగ్రాం లీడ్ తారక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటిస్తున్నామన్నారు. అన్ని పాఠశాలలను పరిశీలించిన తదుపరి ఐటిడిఏ పిఓ మి.రాహుల్ ను కలిసి మైండ్‌స్పార్క్ విద్యపట్ల శ్రద్ధ తీసుకునే విధంగా ప్రణాళికలు అందజేయాలని కోరనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కంప్యూటర్ విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# 75 వ వనమహోత్సవంలో ఉన్నత పాఠశాల

**దమ్మపేట రూరల్ , ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక పట్టణ కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. 75 వ వనమహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో క్రొత్త మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఉషారాణి మాట్లాడుతూ మొక్కలను పెంచడం వలన భావి తరలా వారికి చక్కని ఆక్సీజన్ లభిస్తుందన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం ప్రతిఒక్కరూ ఒక మొక్కను నాటాలని సూచించారు. ఆనాడు చరిత్ర గమనించినట్లైతే ఆశోకుడు రోడ్డుకు ఇరువైపులా చెట్లను పెంచెను అనే పాఠ్యాంశాలను విద్యార్థులు గుర్తుకు తెచ్చుకొని అదే బాటలో మరలా మొక్కలను నాటాలన్నారు. మొక్కలు పెద్దవైతే మానులై కార్బండైఆక్సైడ్ తీసుకొని మానవాళికి



అవసరమైన ఆక్సీజన్ ను అందిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రపంచమంతా కలుషితమయంగా మారుతుందని, కనీసం స్వచ్ఛమైన గాలికోసం కూడా పోరాటాలు, యుద్దాలు చేయాల్సిన పరిస్థితులు రావొచ్చునేమో అన్నట్లుగా ప్రస్తుత పరిస్తితులు మారుతున్నాయన్నారు. అటవీ జంతువులు ఇప్పటికే అడవులు లేక వాటి జీవనం సాగించలేక గ్రామాలలో సంచరిస్తున్నాయని అన్నారు. ఉదాహరణకు మనం రోజూ చూసే కోతులు గతంలో అడవులలో ఉండేవని, కాలక్రమేణా అడవులు అంతరించి పోతుండటంతో అవి గ్రామాలలోనే వాటి జీవనం కొనసాగుతున్న విషయాన్ని గమనించాలని తెలిపారు. దట్టమైన అడవుల వలన పరిపూర్ణంగా సకాలంలో వర్షాలు కురుస్తాయని, తద్వారా పంటలు సకాలంలో పండుతాయని ,దాని వలన ప్రజలు సురక్షితంగా ఉంటారని, దేశ ఆర్థిక ప్రగతికి తోడ్పాటును అందిస్తాయని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని , సంబంధిత అటవీశాఖాధికారులు ప్రతి నెలా మొక్కలు నాటడంవలన కలిగే ప్రయోజనాలను గ్రామాలలో తెలియజేసే కార్యక్రమాలు చేపట్టినట్లైతే మరింత చైతన్యం కలుగుతుందని భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అత్తిలి శ్రీనివాసరావు ,రాంబాబు,భాస్కరాచారి, జగదీశ్వరి,అమృత కుమారి,నాగేశ్వరరావు, భాగ్యలక్ష్మి,విజయ, సురేష్,మల్లేశ్వరరావు, కొండలరావు,మోహనరావు,పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ పాకనాటి శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయండి

**అశ్వారావుపేట రూరల్, జూలై 4 ప్రభాతవార్త:**
మండలంలోని గుమ్మడవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని గురువారం గ్రామస్థులు వినతులు చేసుకున్నారు. పాఠశాలలో దాదాపు 120 మంది విద్యార్థులు ఉండగా కేవలం ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని ఇటీవల జరిగిన బదిలీల్లో ఉపాధ్యాయులు ఇతర ప్రాంతాలకు వెళ్ళడం జరిగిందని కావున వెంటనే ఇక్కడ ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు విద్య అందించాలని కోరారు. మండల విద్యాశాఖకు వినతిపత్రం అందజేశారు.

## నీట్‌లో నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలి




**అశ్వారావుపేట రూరల్, జూలై 4 ప్రభాతవార్త:**
నీట్‌లో నష్టపోయిన విద్యార్థులకు నష్టపరిహారం కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని ఎఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి అద్దంకి సాయి విష్ణు, అధ్యక్షులు రహీం తుల్లాహ్ డిమాండ్ చేశారు. గురువారం నిర్వహించిన దేశవ్యాప్త బంద్‌లో భాగంగా అశ్వారావుపేటలో పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు బంద్ పాటించాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నీట్‌లో జరిగిన అవకతవకలకు వ్యతిరేకంగా జరిగిన బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. విద్యార్థులకు నష్టపరిహారం కేంద్ర ప్రభుత్వం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు సయ్యద్ సలీమ్, గన్నెన రామకృష్ణ, దోమల అనిల్‌కుమార్, జీళ్ళ శ్రీను, నాగరాజు, రమేష్, శ్రీను, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## పేటలో మాజీ సిఎం రోశయ్య జయంతి వేడుక

**అశ్వారావుపేట రూరల్, జూలై 4 ప్రభాతవార్త:**



మండల కేంద్రం అశ్వారావుపేటలో దివంగత మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి, తమిళనాడు గవర్నర్ కొణిజేటి రోశయ్య జయంతి వేడుకను గురువారం నిర్వహించారు. మండల ఆర్యవైశ్య సంఘం, పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక భద్రాచలం రోడ్‌లో గల పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అదే విధంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళి అర్పించారు. ముఖ్యమంత్రిగా, మంత్రిగా రాష్ట్రానికి రోశయ్య చేసిన సేవలను, ఆర్యవైశ్య అభివృద్ధికి ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు శీమకుర్తి శ్రీనివాసరావు, జల్లిపల్లి లోక్‌నాద్ గుప్త, కొణిజర్ల ఉమామహేశ్వరరావు, శీమకుర్తి తాతా శ్రీనివాసరావు, ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, శీమకుర్తి సుబ్బారావు, జల్లిపల్లి దేవరాజ్, తోకల హరీష్‌గుప్త, చందు పాల్గొన్నారు.

## వృద్ధులకు పాలు, రస్కులు పంపిణీ

ఆర్యవైశ్య ముద్దుబిడ్డ కొణిజేటి రోశయ్య పుట్టినరోజు సందర్భంగా వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని వాసవిక్లబ్ డిస్ట్రిక్ జాయింట్ సెక్రటరీ శీమకుర్తి సుబ్బారావు ఆధ్వర్యంలో అనాధాశ్రమంలోని వృద్ధులకు గురువారం పాలు, రస్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దూపకుంట్ల వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, కంచర్ల సత్తిబాబు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త



**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## రామచంద్రయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం



**దమ్మపేట,ఏజెన్సీ,జూన్,24,ప్రభాతవార్త ;**
పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య కుటుంభానికి సోయం వంశీకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కూనవరం గ్రామంలో గురువారం సకిని రామచంద్రయ్య దశదినకర్మ జరిగింది.ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గ ఆదివాసి నాయకులు సోయం వంశీయులతో కలిసి వీరభద్రం పాల్గొన్నారు.ముందుగా సకిని రామచంద్రాయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పిచారు.అనంతరం వారి సతీమణి, కుమారుడకు సోయం వంశీకులు ఆర్థిక సహాయన్ని అందించారు.సమ్మక్క,సారలమ్మ జీవిత చరిత్రను డోలు వాయిద్యంతో చెప్పిరని ఆయన ప్రతిభ గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రధానం చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో సోయం వంశీయులు ఆదివాసి నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## దమ్మపేటలో బంద్ విజయవంతం




**దమ్మపేట, జూలై 4 ప్రభాతవార్త:**
విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన దేశవ్యాప్త బంద్ దమ్మపేట మండలంలో విజయవంతం అయింది. ఎఐఎస్ఎఫ్ నాయకులు పాఠశాలలను బంద్ చేయించి ప్రదర్శన జరిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ మోడీ నీట్ స్కామ్‌పై సమగ్ర విచారణ జరిపించాలని అలాగే నీట్ రద్దు చేయడం ద్వారా నష్టపోయిన అభ్యర్థులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. దేశంలో పాఠశాలల మూసివేతను ఆపివేయాలని, ఫీజులను నియంత్రించాలని, నూతన విద్యా విధానం రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బత్తుల సాయి, పానుగంటి గణేష్, షేక్ జిలానీ, సిరాలపు సతీష్, మురళి, కొప్పుల శ్రీను పాల్గొన్నారు.

## రోశయ్యకు ఘన నివాళులు

**దమ్మపేట, జూలై 4 ప్రభాతవార్త:**



మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యకు దమ్మపేట మండల ఆర్యవైశ్యులు గురువారం ఘన నివాళులు అర్పించారు. రోశయ్య జన్మదినం సందర్భంగా స్థానిక వాసవి భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆర్యవైశ్య ఆణిముత్యం రోశయ్య ముఖ్యమంత్రిగా, తమిళనాడు గవర్నర్ ఎన్నో ఉన్నత పదవులను అలంకరించి ప్రజలకు సేవ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో దారా మల్లిఖార్జునరావు, దారా యుగంధర్, అత్తులూరి వెంకటరామారావు, ప్రసాద్ పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం

**సమాజంలో బలహీన వర్గాల కోసం పోరాటం చేయడమే ఆయనకు నిజమైన నివాళి**

**ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు**



**కార్పొరేషన్,జులై 4, ప్రభాతవార్త:** భూమి కోసం, భుక్తికోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నేలకొరిగిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం కావాలని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ పేర్కొన్నారు. దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా అమరుల త్యాగాలను మాజీ ఎంపీ నామ స్మరించుకున్నారు. కొమరయ్య పోరాటతత్వం, ఎందరో త్యాగాల స్ఫూర్తితోనే మనమంతా తెలంగాణను సాధించుకున్నామని చెప్పారు. తెలంగాణ అమరుల మహోన్నత త్యాగాలను సమున్నతంగా గౌరవించుకునేందుకు భవిష్యత్తు తరాలు, అమరుల త్యాగాలను సమున్నతంగా గౌరవించుకునేందుకు,భవిష్యత్తు తరాలు, అమరుల త్యాగాల చారిత్రక సందర్భంగా తెలంగాణ అమరజ్యోతి నాడు కేసిఆర్ ప్రజ్వలనం చేవారని అందులో తాను పాల్గొని స్ఫూర్తిపొందినట్లు నామ నెమరు వేసుకున్నారు. అంతే కాకుండా ఆ మహనీయుడు జీవిత చరిత్రను విద్యార్థులకు తెలుసుకొని వారి ఆశలు, ఆశయాలకు కృషి చేసేలా నాటి ప్రభుత్వం పాఠ్యాంశం పెట్టిందని ఈ సందర్భంగా నామ పేర్కొన్నారు. సమాజంలో ఉన్న బలహీన వర్గాల తరపున పోరాడటమే ఆయనకి ఇచ్చే నిజమైన నివాళి అనినామ అభిప్రాయపడ్డారు.

# ఐటీఐలో 2వ విడత అడ్మిషన్లకు దరఖాస్తులు అహ్వానం

**- మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ బి.ప్రభాకర్**



**మణుగూరు, ప్రభాతవార్త, జులై 4 :** 2024-25 విద్యా సంవత్సరానికి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలో వివిధ ట్రేడ్‌ల్లో ప్రవేశం పొందుట కొరకు 2వ విడత దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ బి.ప్రభాకర్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు ప్రభుత్వ ఐటీఐలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 4 నుండి 15 వరకు ఐటీఐలో ప్రవేశం కొరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. 10వ, 8వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అందరూ ఐటీఐ కోర్సుల్లో ప్రవేశం పొందేందుకు దరఖాస్తులు చేసుకోవడానికి 1 ఆగస్టు 2024 నాటికి 14 సంవత్సరాలు వయస్సు నిండిన వారు అర్హులన్నారు. ఆపై ఏ వయస్సు వారైన అర్హులే అన్నారు. ఆన్‌లైన్ ద్వారా వెబ్‌సైట్‌లో విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఒరిజినల్ సర్టిఫికేట్లు స్కాన్ చేసి వాటిని వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మణుగూరు ప్రభుత్వ ఐటీఐలోని ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డ్రాఫ్ట్‌మెన్(సివిల్), డీజిల్‌మెకానిక్, కంప్యూటర్ ప్రోగ్రామ్ అసిస్టెంట్(కోపా) కోర్సులలో సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ నెల 15లోగా ఐటీఐలో దరఖాస్తులు ఆన్‌లైన్ చేసుకోవడానికి ప్రత్యేక సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఇటీవల సంప్లిమెంటరీలో 10వ తరగతి పాసైనవారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొదటివిడత దరఖాస్తు చేసుకొని సీటు రానివారు అప్షన్ పెట్టుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9440206990 ఫోన్ నెంబరుకు సంప్రదించాలని ఆయన తెలిపారు.



# వారపు సంత వేలం పాట

**-రూ.26,45,000**

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:** మోరంపల్లిబంజర్ వారపు సంత వేలం పాట విజయవంతంగా గురువారం ముగిసింది. మోరంపల్లిబంజర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో మోరంపల్లిబంజర్ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో జమలారెడ్డి అధ్యక్షతన డిఎల్పివో సుధీర్ ఆధ్వర్యంలో సంత పాటను రూ.26,54,000ను అశ్వాపురం మండలం, అశ్వాపురం గ్రామానికి చెందిన తేజావత్ కోటేశ్వరరావు పాటను కైవసం చేసుకున్నారు. ఈ సంవత్సరం కనీస మద్దతు ధర రూ.22,24,000గా నిర్ణయించారు. కాగ సంత వేలం పాటను రూ.23లక్షల నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సునీల్ శర్మ, పంచాయతీ కార్యదర్శులు భవాని, వెంకటేశ్వర్లు, స్థానిక గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా రామారావు, త్రిమూర్తులు ఎన్నిక



అధ్యక్ష, కార్యదర్శులను సన్మానించిన ఎమ్మెల్యే దంపతులు



**ప్రెస్ క్లబ్‌కు సహాయ, సహకారాలు అందిస్తా**

**సత్తుపల్లి, జూలై 04, ప్రభాతవార్త:** సత్తుపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం టియుడబ్ల్యూజె (ఐజెయు) అనుబంధ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివా సరెడ్డి ఆశీస్సులతో టియుడబ్ల్యూజే (ఐజెయు) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు విరహత్‌అలీ, కట్టెకోల రామనారాయణ, జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర కార్య వర్గ, జిల్లా ఉపాధ్యక్షుడు వి. వెంకటే శ్వరరావు, షేక్ ఖాదర్‌బాబాల సలహాలు, సూచనల మేర కు ఈ దిగువ తెలిపిన అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు బివి. రామారావు (టివి 9), చక్రవు త్రిమూర్తులు (వార్త)లను ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. వీరితో పాటు మిగతా కార్య వర్గాన్ని కూడా గురువారం ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన అధ్య క్ష, కార్యదర్శులు బివి. రామారావు, సిహెచ్. త్రిమూర్తులను గురువారం క్యాంపు కార్యాల యంలో ఎమ్మెల్యే డా. మట్టా రాఘవమ యి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానందలు ఘనంగా శాలువా లతో సన్మానించారు. అనంతరం వారు నూత నంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని అందరినీ సాదరంగా ఆహ్వానించి భవిష్యత్‌లో టియుడ బ్ల్యూజె ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి ప్రభు త్వ పరంగా, నా వంతుగా ఎల్లవే ళలా సహ య, సహకారాలు అందిస్తామని ఎమ్మె ల్యే డా. రాఘమయి, దయానంద్ అన్నారు. జర్న లిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తామని ఈ సంద ర్భంగా వారు హామీ ఇచ్చారు. ఈ నూతన కమి టీలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు భట్ల శ్రీనివా సరావు (బెస్ట్ న్యూస్), డి. క్రాంతి ( 6టివి), ఎస్‌కె.మున్నీర్ (సికె న్యూస్), సహాయ కార్య దర్శిగా ఐ శ్రీనివాస్‌రావు (జ్యోతి న్యూస్), తడికమళ్ల అప్పారావు (న్యూస్ పాయింట్ 9), ప్రచార కార్యదర్శిగా కోట అశోక్‌రాజా, (తెలం గాణ), కోశాధికారిగా కందుల గురవయ్య ( 10 టివి), సహాయ కోశాధికారిగా ఎస్‌కె. పాషా, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షు లుగా జెమినీ సతీష్ (జర్నలిస్టుల టివి), ఎల క్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శిగా పి. రామకృష్ణ, ప్రెస్ క్లబ్ ఈసీ సభ్యులుగా టి. రాంబాబు (సివి ఆర్), కోరేటి శ్రీనివాసరావు ( ప్రజా జ్యోతి)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్ర మంలో జర్నలిస్టులు నిమ్మగడ్డ శ్రీకాంత్, రాంప్రసాద్, సూర్య గంట్ల, రమణ, జంగం కిరణ్ కుమార్, కృష్ణ, చారి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీలకు రేట్లు పెంచాలి

**మణుగూరులో మహిళల ఆందోళన**



**మణుగూరు, ప్రభాతవార్త, జులై 4 :** మండలంలో వ్యవసాయ కూలీలకు రేట్లు పెంచాలని మణుగూరులో మహిళలు ఆందోళన నిర్వహించారు. మణుగూరు, అన్నారం, శివలింగాపురం, గుట్టమల్లారం, శాస్త్రీనగర్ గ్రామాలకు చెందిన వ్యవసాయకూలీలు మణుగూరు శివాలయం వద్ద ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పత్తి కూలీ, కలుపు తీసేందుకు రోజుకు రూ.250 ఇస్తున్నారని, రూ.300లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎకరం పొలం నాటువేసేందుకు రూ.5వేలు ఇవ్వాలని కోరారు. రైతులు ఆలోచించి కూలీ రేట్లు పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ధనమ్మ, నాగలక్ష్మి, కుమారి, సరస్వతి, లక్ష్మి, అరుణ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చర్లలో వెలసిన గోడపత్రాలు

**చర్ల ప్రభాతవార్త:**



చర్ల మండలంలోని పలు గ్రామాలలో ప్రజా సంఘాలకు మావోయిస్టులకు వ్యతిరేఖంగా గోడపత్రాలు వెలిసాయి. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో నడిపల్లి గ్రామానికి చెందిన ఆదివాసీ మహిళ జోగి(50) మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి శాశ్వత దివ్యాంగురాలిగా మారిందని, ప్రజా సంఘాలు ఈ ఘటనపై నిజ నిర్ధారణ చేసి బాధిత మహిళకు న్యాయం చెయ్యాలని, తెలంగాణ ప్రాంతానికి చెందిన నడిపల్లి వాసులు బంధువర్గాలు డిమాండ్ చేశారు.

# పీహెచ్‌సీను తనిఖీ చేసిన అడిషనల్ డైరెక్టర్ డా.అమర్‌సింగ్

**-సికిల్‌సెల్ డిజీస్ స్క్రీనింగ్‌లో ప్రతి ఒక్కరికి అబాకార్డు అందించాలి**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** ప్రైవేటు ఆఫ్ పబ్లిక్ హెల్త్ అడిషనల్ డైరెక్టర్ డా.అమర్‌సింగ్ దుమ్ముగూడెం మండలంలోని దుమ్ముగూడెం, నర్సాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ .. జాతీయ సికిల్‌సెల్ డిసీజ్ నిర్మూలన కార్యక్రమం గురించి అడిగి తెలుసుకున్నారు. సికిల్ సెల్ డిసీజ్ స్క్రీనింగ్‌లో ప్రతి ఒక్కరికి అబాకార్డు క్రియేట్ చేయాలని స్క్రీనింగ్ టెస్టులో పాజిటివ్ కానీ, క్యారియర్ కాని వచ్చిన వారికి తప్పకుండా కన్ఫర్మేషన్ టెస్టు (హెచ్‌పీఎల్‌సీ) కోసం టీ.హబ్‌కు సాంపిల్ పంపాలని వైద్యాధికారులను ఆదేశించారు. పీహెచ్‌సీలో జరిగే కాన్పులు, సీజనల్ వ్యాధుల గురించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై వైద్యాధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం, నర్సాపురం పీహెచ్‌సీల వైద్యాధికారులు డా.పుల్లారెడ్డి, డా.సుభాష్, ప్రోగ్రాం అధికారి డా.స్పందన, డా.రాకేష్, పలువురు వైద్యఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ కమిషనర్



**కార్పొరేషన్, జులై 4, ప్రభాతవార్త:** నగరంలో కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఖమ్మం నూతన మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌ను గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# భూమి కోసం, భుక్తి కోసం ప్రాణాలు ఒడ్డిన తెలంగాణ ముద్దుబిడ్డ దొడ్డి కొమరయ్య

## ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో



**ఖమ్మం, జులై 4, ప్రభాతవార్త:**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, భూమి కోసం, భుక్తి కోసం, జాతి విముక్తి కోసం ప్రాణాలు ఒడ్డిన తెలంగాణ ముద్దుబిడ్డ దొడ్డి కొమరయ్య అని ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య అన్నారు. దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో ఖమ్మం ట్యాంక్‌బండ్ వద్ద గల దొడ్డి కొమరయ్య విగ్రహానికి అధికారులు, బిసి సంఘాల నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భాగంగా కొందరి చేతిలో కేంద్రికృతమైన వేలాది ఎకరాల భూమిని వారి కబంధ హస్తాల నుంచి విముక్తిచేసి పేదలకు పంచిన తెలంగాణ సాయుధ పోరాట అమరుడిగా దొడ్డి కొమరయ్యను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిబిసిడిఓ జ్యోతి, ఏబిసిడిఓ మందుల ఈదయ్య, జిల్లాలోని అన్ని బిసి సంఘాల నాయకులు కూరాకుల నాగభూషణం, పి.రాంమూర్తి, బమ్మిడి శ్రీనివాస్, అమరగాని వెంకన్న, సిహెచ్.మల్లేశం, ఆర్.ఉపేందర్, ఎస్‌కె.షకీనా, బి.జోత్స్ననాయక్, పగడాల నాగరాజు, కె.ప్రసన్న కృష్ణ, ఆర్.ఉపేందర్, జె.విజయరామకృష్ణ, ఎం.పాపారావు, పి.రమణ కుమార్, డి.శ్రీరాములు, పి.లక్ష్మణరావు, బి.చింతయ్య, బంధం నాగేశ్వరరావు, పి.మధు, బి.తిరుమలరావు, జి.వెంకట్రామయ్య, బి.పద్మాచారి, పెళ్లూరు విజయ్‌కుమార్, వై.ధనలక్ష్మి, ఎన్.స్వరూపరాణి, జి.వెంకట్రాణి, కె.నాగయ్య, డి.జయ, సిహెచ్.నాగేశ్వరరావు, ఎస్.కె.అబ్దుల్ రెహమన్, ఎం.గంగయ్య, వి.నిరోష, బి.శివసాయికుమార్ పాల్గొన్నారు.

### ఘనంగా దొడ్డి కొమరయ్య వర్ధంతి

**కార్పొరేషన్, జులై 4, ప్రభాతవార్త:**



నగరంలో లకారం ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొమరయ్య 1927 ఏప్రిల్ 3న జనగామ జిల్లా, దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామంలో సాదారణ గొర్రెల పెంపకందార్ల కుటుంబంలో జన్మించాడు. తెలంగాణ రైతాంగ పోరాటంలో నిజాం నిరంకుశత్వాన్ని ఎదురించి తుపాకి తూటాలకు నేలరాలిన అరుణతార దొడ్డి కొమురయ్య అని తెలంగాణ సాయుధ పోరాటంలో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య గారి జయంతి జులై4న అధికారికంగా నిర్వహించడానికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసీఆర్ ఆనాటి తెలంగాణ ప్రభుత్వం 2023 ఏప్రిల్ 2న ఉత్తర్వులు జారీ చేసింది. ఏప్రిల్ 3న హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు అధికారికంగా ఘనంగా నిర్వహించబడ్డాయి. అదే విధంగా ఖమ్మంనియోజకవర్గంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ బిసిల అభ్యున్నతి కోసం ఆత్మగౌరవంతో తలెత్తుకొని తిరిగే విధంగా బిసి భవన్ నిర్మించారు. దానికి చిన్న చిన్న పనులు పెండింగ్‌లో ఉన్నందున ఓపెనింగ్ చేయలేకపోయారు. ఏది ఏమైఆ ప్రస్తుత శాసనసభ్యులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంటనే వాటిని పూర్తి చేసి బిసి బిడ్డలకు అంకితం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి అధ్యక్షులు కూరాకుల నాగభూషణం యాదవ్, బిచ్చాల తిరుమలరావు, వలరాజు, కన్నం ప్రసన్న, అమరగాని వెంకన్న, నగరప్రచార కార్యదర్శి సఖినా, నిరోషా, చిన్నం మల్లేశం ఉస్మాన్, మలుసురు నాగేశ్వరరావు, నాగరాజు, నాగేశ్వరరావు, శివ పాల్గొన్నారు.



ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## ఘనంగా దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి

**కార్పొరేషన్, జులై 4, ప్రభాతవార్త:**
నగరంలో దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా ట్యాంక్ బండ్ దగ్గర వున్న దొడ్డి కొమరయ్య విగ్రహానికి గురువారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముదుముంతల గంగరాజుయాదవ్, బొంబుడి శ్రీనివాస్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ చేతులు నాగేశ్వరరావు యాదవ్, మొర్రిమేకల కోటయ్య యాదవ్, పొదిల భూపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల చట్టాలను రద్దు చేయాలని రిలే నిరాహార దీక్షలు

**ఖమ్మంలీగల్, జులై 4, ప్రభాతవార్త:**



అమల్లోకి వచ్చిన నూతన నల్ల చట్టాలను రద్దు చేయాలని పలు న్యాయవాద సంఘాల నాయకులు డిమాండ్ చేస్తూ బుధవారం ఖమ్మం కోర్టు ప్రాంగణంలో బార్ ఆసోసియేష్ అధ్వర్యంలో రిలే నిరహర దీక్షలను న్యాయవాదులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏడునూతల శ్రీనివాసరావు, చింతనిప్పు వెంకట్, పి.అమర్ చంద్, బిచ్చాల తిరుమలరావు, ఒరుగంటి శేషగిరిరావు, జె.హేమంతకుమార్, తౌఫిక్, శరత్‌బాబు, ఆర్ పావెల్, వీరు రీలే నిరహరదీక్ష చేపట్టారు. న్యాయవాదులకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి పోటు ప్రసాద్, సిపియం నాయకుడు నున్నా నాగేశ్వరరావులు సంఘీభావం తెలిపారు. న్యాయవాదులు బార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ, ఐతం రవీంద్ర, ఆకుల శేఖర్‌బాబు, మేకల సుగుణరావు, ఉమా మహేశ్వరరావు, వెంకియా, మీసాల వెంకటేశ్వరరావు, పట్టాభి, తన్నీరు పాపయ్య, వివిధ లీగల్ సెల్ న్యాయవాదులు సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## సమాజంలో పెరిగిపోతున్న నేర ప్రవృత్తి

### అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100

### పోలీస్ కమిషనర్ సునీల్‌దత్

**క్రైం ఖమ్మం, జులై 4,ప్రభాతవార్త:**



సమాజంలో పెరిగిపోతున్న నేర ప్రవృత్తి కట్టడికి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ తెలిపారు. గురువారం నగర పోలీస్ కమీషనరేట్ కార్యాలయం నుండి ఈ ప్రకటన చేశారు. ప్రజల ధన మాన ప్రాణాలే ధ్యేయంగా ఏర్పాటు చేసిన డయల్ 100ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జూన్ నెల మొత్తం 4469 కాల్స్ వచ్చాయని వాటిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని పేర్కొన్నారు. డయల్ 100కింద అత్యాయత్నం మహిళలపై ఎనిమిది కేసులు నమోదయ్యాయని వివరించారు. వీటిలో భాగంగా 19 దొంగతనాలు, 28 సాధారణ ఘటనలు, 17యాక్సిడెంట్లు, నాలుగు అనుమానస్పద, మరో 24 ఇతర కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. కొంత మంది వ్యక్తులకు డయల్ 100 పట్ల అవగాహన లేకపోవడం వల్ల ఫేక్ కాల్స్ చేస్తున్నారని అలా చేయవద్దు అని అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే 24గంటలు పోలీస్ సమయ వేళల్లో సహాయం పొందాలని కోరారు.

## ఘనంగా కొణిజేటి రోశయ్య 91వ జయంతి వేడుకలు



**కార్పొరేషన్, జులై 4, ప్రభాతవార్త:**
నగరంలో వాసవి క్లబ్ సాయిగణేష్‌నగర్‌లో బోనకల్‌రోడ్డు జిల్లా కార్యాలయంలో కొనిజెట్టి రోశయ్య 91వ జయంతి సందర్భంగా నగర అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్, కొదుమూరి మోహన్‌రావు, జగన్నాదం ఆధ్వర్యంలో రోశయ్యకు గురువారం ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి గవర్నర్‌గా పలు సేవా కార్యక్రమాలు అందించి 16సార్లు రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన మన ఏకైక ఆర్యవైశ్య మణిరత్నం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పెద్దలు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని రోశయ్య చేసిన సేవలను కొనియాడారు. వాసవి క్లబ్ సాయిగణేష్‌నగర్ ప్రెసిడెంట్ రాయపూడి ఫణిరాజ్‌కుమార్, సెక్రటరీ బిజ్జాల విశ్వనాథం, కోశాధికారి డోకుపర్తి నాగేశ్వరరావు, తేలుకుంట్ల ఓంకార్, తేలుకుంట్ల శ్రీనివాసరావు, గన్నవరపు శ్రీనివాసరావు, చెడే వెంకటేశ్వరరావు, వల్లాల యుగంధర్, భూమా నవీన్ బిక్షమయ్య, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మేయర్

**కార్పొరేషన్, జులై 4, ప్రభాతవార్త:**



నగరంలో కలెక్టర్ కార్యాలయంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్‌ను నగర మేయర్ పునుకొల్లు నీరజ మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాన్ని అందించారు.




# సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా

- ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు
- నిరంతరం వైద్యసేవలు అందించాలి
- మణుగూరు ప్రభుత్వ ఏరియా

ఆస్పత్రిని సందర్శించిన ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 4 :*



ప్రజలకు నిరంతరం వైద్యసేవలు అందజేయాలని, ఆస్పత్రికి వచ్చిన ప్రజలను ఇబ్బందులు పెట్టవద్దని, ప్రధాన సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని సందర్శించి వైద్యసేవలను పరిశీలించారు. అనంతరం వైద్యులతో మాట్లాడుతూ.. అత్యవసరమైతేనే భద్రాచలం, కొత్తగూడెం ప్రధాన ఆస్పత్రులకు రిఫర్ చేయాలని, చిన్నచిన్న ఆరోగ్య సమస్యలను రిఫర్‌చేసి ప్రజలను ఇబ్బందులు పెట్టవద్దన్నారు. పినపాక నియోజకవర్గానికి కేంద్రంగా ఉన్న మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ప్రజలకు నిరంతరం మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. ఆస్పత్రికి అవసరమైన వైద్యపరికరాల కోసం ప్రతి పాదనలు తయారుచేసి ఇవ్వాలని, సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆస్పత్రి సిబ్బంది కొరతతో పాటు ప్రధాన సమస్య లను పరిష్కరిస్తా నన్నారు. స్టాఫ్ నర్సులు వైద్యానికి వచ్చే రోగులతో స్నేహభావంతో మెలగాలన్నారు. ఈ సమావేశంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇంటిస్థలాలు ఇవ్వాలి

-మణుగూరు తహశీల్దార్‌కు ప్రజాసంఘాల వినతి

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 4 :*



మండలంలో ఇంటిస్థలాలు లేని పేదలకు ఇంటిస్థలాలు ఇవ్వాలని కోరుతూ మణుగూరు మండల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రజాసంఘాల నాయకులు సత్రపల్లి సాంబశివరావు, కె.గౌరి, సారక్క, తేజశ్రీ, సరిత, కృష్ణవేణి, లక్ష్మి, శ్రావణి, కృష్ణకుమారి, శాంతి, సీతమ్మ, అనూష, భాగ్య, స్వరూప, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపోరాటాలు నిర్వహించాలి

- మండల సీపీఎం కార్యదర్శి కొడిశాల రాములు

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 4 :*



నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటాలు నిర్వహించారని, ఈ పోరాటంలో గుర్తుకు వచ్చేది దొడ్డి కొమరయ్య అని ఆయన స్ఫూర్తితో ప్రజాపోరాటాలు నిర్వహించాలని మణుగూరు మండల సీపీఎం కార్యదర్శి కొడిశాల రాములు అన్నారు. ఆయన గురువారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన దొడ్డి కొమరయ్య వర్ధంతిసభలో పాల్గొని మాట్లాడారు. ఆయన పోరాటస్ఫూర్తిని తెలంగాణ సమాజం గుర్తుకు తెచ్చుకోవాల్సిన అవసరం వచ్చిందన్నారు. తొలుత దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సత్రపల్లి సాంబశివరావు, తోట పద్మ, పి.నాగేశ్వరరావు, గౌరి, సారక్క, సరిత, తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలి

- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 4 :*

విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు గ్రేస్‌మిషన్ స్కూలు విద్యార్థులకు పుస్తకాలు, బట్టలు, బ్యాగులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జీటీఎస్‌ఎస్ నిర్వాహకులు జాకబ్, సీఐ సతీష్‌కుమార్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, శివసైదులు, దొబ్బల వెంకటప్పయ్య, మాదాడి రాజేష్, తిరుమలేష్, గాండ్ల సురేష్, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికులకు రైన్‌కోట్లు అందజేయాలి

- ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి రాజేందర్

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 4 :*



మున్సిపల్ కార్మికులకు రైన్‌కోట్లు అందించాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి రాజేందర్ అన్నారు. ఆయన గురువారం మణుగూరులో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వర్షం వస్తే కార్మికులు తడిసి జలుబు, జ్వరం వంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని, వర్షం నుంచి రక్షణ కొరకు రైన్‌కోట్లు అందజేయాలన్నారు. తొలుత మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఆర్.వెంకటేశ్వర్లు, పి.లక్ష్మీనారాయణ, నర్సింహారావు, సురేష్, కోటి, రవి, దుర్గయ్య, సరస్వతి, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ సకిని రామచంద్రయ్యకు ఘననివాళులు

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 4 :*



మణుగూరు మండలం కూనవరం గ్రామంలో గురువారం పద్మశ్రీ సకిని రామచంద్రయ్య దశదిన కర్మలకు హాజరైన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, దొబ్బల వెంకటప్పయ్య, పాల్వంచ రాములు, గాండ్ల సురేష్, జి.కోటేశ్వరరావు, జీవీ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు విగ్రహం ఆవిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 4 :*



మణుగూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నందు మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం ఆవిష్కరించారు. అనంతరం అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకల్లో పాల్గొని విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల క్షత్రియసేవాసమితి అధ్యక్షులు సరస్వతి ఐరన్ రాజు, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, పట్టణ ప్రముఖులు, క్షత్రియసేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో పోలీసుల కార్డన్‌సెర్చ్

- 20బైకులు, 4ఆటోలు సీజ్
- డీఎస్పీ రవీందర్‌రెడ్డి

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 4 :*



మణుగూరు పట్టణంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో శివలింగాపురం గ్రామం నందు గురువారం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ తనిఖీలు చేసి ఇంట్లో నివశిస్తున్న కుటుంబసభ్యుల వివరాలు సేకరించి వారి ఆధార్‌కార్డులను పరిశీలించారు. అనుమానితుల గురించి ఆరాతీశారు. ఈ కార్డన్ సెర్చ్‌లో ఎలాంటి ధ్రువపత్రాలు లేని 20 ద్విచక్రవాహనాలు, 4 ఆటోలు సీజ్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. పట్టణంలోని శివలింగాపురం గ్రామంలో కార్డన్‌సెర్చ్ నిర్వహించామన్నారు. గ్రామంలో అసాంఘీకశక్తులు ఎవరైనా ఉన్నారా అని తనిఖీలు నిర్వహించామన్నారు. ప్రజలకు నేరాలపట్ల అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ సతీష్‌కుమార్, అశ్వాపురం సీఐ అశోక్‌రెడ్డి, మణుగూరు, అశ్వాపురం ఎస్సైలతో పాటు పెద్ద ఎత్తున పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

తహసీల్దార్ సూర్య నారాయణ

*పినపాక, జూలై 04, ప్రభాతవార్త*



మండల పరిధిలో గల ప్రభుత్వ భూములను ఎవరు ఆక్రమించినా చట్టపరమైన చర్యలు తీసుకుని ఆ భూమిని స్వాధీనం చేసుకుంటామని తహసీల్దార్ సూర్యనారాయణ హెచ్చరించారు. పలు ప్రభుత్వ భూములు ఆక్రమించినట్లు తమ దృష్టికి వచ్చిన నేపథ్యంలో గురువారం మండల పరిధిలోని గోపాల్‌రావుపేట, పినపాక, ఐలాపురం, జానంపేట ప్రాంతాల్లో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను సర్వేయర్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌తో కలిసి పరిశీలించామని ఆయన తెలిపారు. ఆక్రమణకు గురైన భూములను త్వరలోనే స్వాధీనం చేసుకుని ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు, సంక్షేమ పథకాల కోసం ఆ భూములను కేటాయించడం చట్టపరమైన చర్యలకు రంగం సిద్ధం చేస్తున్నామన్నారు. ఆర్ఐ బాలకృష్ణ, సర్వేయర్ నరేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నీట్ పరీక్షపై ఆరోపణలను విచారణ జరిపించాలి...




**చింతకాని, జూలై 4,, (ప్రభాతవార్త) :**
నీట్ పరీక్ష లీకేజ్‌పై సమగ్ర విచారణ జరిపి ఎన్టీఎను రద్దు చేయాలని, ఎస్ఎఫ్ఐ చింతకాని మండల అధ్యక్షుడు కార్యదర్శులు ఎం రాజేష్ నవీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం దేశవ్యాప్తంగా నిర్వహించిన విద్యా సంస్థల బందులో భాగంగా చింతకాని మండలంలో స్కూల్స్ అన్నింటిని బంద్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పరీక్షల లీకేజీ పై కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని ప్రధాని మోదీ బాధ్యాయుతంగా సమాధానం చెప్పి నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని లీకేజ్ నింధితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నీట్ లీకేజ్ వ్యవహారం అత్యంత దుర్మార్గమని 24లక్షల మంది విద్యార్థుల జీవితాలతో కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఆటలాడుకుంటుందని వారు మండిపడ్డారు. దీనికి బాధ్యత వహిస్తూ తక్షణమే కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమాదానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) గత చరిత్ర మొత్తం లీకేజీల పర్వంగా ఉందన్నారు. విద్యావ్యవస్థను లీకేజీల వ్యవస్థగా మార్చిన ఘనత బీజేపీదే అన్నారు. ఎన్టీఏను రద్దు చేసేంతవరకు విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించేంతవరకు ఈ పోరాటం ఆగదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ చింతకాని మండల నాయకులు షేక్ రహీం, కొత్తగుండ్ల మురళీ, కనకపూడి లక్ష్మణ్, అఖిల్, మధు, కార్తీక్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రావు కుటుంబానికి ఆర్థిక సహాయం

**చింతకాని,జూలై 4, (ప్రభాతవార్త) :**



మండల పరిధిలో నేరడ గ్రామానికి చెందిన పంతంగి వెంకట్రావు వ్యక్తి గత కొద్ది రోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందాడు. వెంకట్రావు కుటుంభ సభ్యులకు చేపల సొసైటీ సంఘం తరుపున రూ. 10వేలు ఆర్థిక సహాయం అందించారు. వెంకట్రావు కుటుంభం నిరుపేదల కుటుంబం మానవత దృక్పదంతో ఈ ఆర్థిక సహాయం అందించారు. బ్రతికున్నప్పుడు చేపల సొసైటీ వారి వెంటనే తిరిగేవాడు వారి ఆ కృతజ్ఞతతో మనలో ఒకడిగా ఉండి చేదోడు వాదోడుగా ఉన్నాడని, అలాంటి వెంకట్రావు కుటుంబానికి ఓ చిన్న కానుక ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపి, పగిళ్లపల్లి పెద్ద వెంకయ్య, మట్టా చిన్న కృష్ణ,మట్టా ఆదినారాయణ, అన్నపురెడ్డి గురుమూర్తి, షేక్ దస్తగిరి,పగిళ్లపల్లి రాములు, మట్టా వెంకట్రావు, షేక్ రసూల్, మట్టా వీదిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ ఎగ్జామ్‌ను రద్దు చేసి మళ్ళీ నిర్వహించాలి...




**ఎర్రుపాలెం జూలై 4, (ప్రభాతవార్త) :**
వామపక్ష విద్యార్థి సంఘాలు నీట్ పేపర్ లీకేజ్‌ను నిరసిస్తూ ఇచ్చిన దేశవ్యాప్త కేజీ టూ పీజీ విద్యాసంస్థల బందు గురువారం ఎర్రుపాలెం మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ కాలేజీలు బంద్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ.... ఇకనైనా కేంద్ర ప్రభుత్వం నీట్ ఎగ్జాం రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని, అదే విధంగా పేపర్ లీకుల కారణమైన (ఎన్‌టీఏ) సంస్థను రద్దు చేయాలని, అదే విధంగా తక్షణమే కేంద్ర విద్యా శాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలని, లేని యెడల మరోసారి విద్యార్థి లోకాన్ని ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్‌లో విచ్చలవిడిగా ఫీజులు పెంచి నిరుపేద కుటుంబాలని దోచుకుంటున్నారు. దీనిపై వెంటనే ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోఆకాష్ నాయక్, విజయ్, చారి, గోపి, సంతోష్ పాల్గొన్నారు.

## రైతు మహాజన సమావేశం



**బోనకల్, జులై 04, (ప్రభాతవార్త)**
మండల పరిధిలోని నారాయణపురం, కలకోట, పెద్దబీరవల్లి, మోటమర్రి సహకార సంఘాల పరిధిలోని రైతుల నుంచి సలహాల, సూచనల కోసం ప్రత్యేక రైతు మహాజన సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు మాట్లాడుతూ సాగు చేసే ప్రతి ఒక్కరికి రైతు భరోసా వర్తింప జేయాలన్నారు. మరికొంతమంది రైతులు గరిష్టంగా పది ఎకరాల వరకు అమలు చేయాలని, బీడు భూములకు, సాగులో లేని భూములకు రైతు భరోసా నిలిపేయాలని రైతులు సూచించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు (కలకోట), చింతలచెరువు కోటేశ్వరరావు (పెద్దబీరవల్లి), బోజెడ్ల పుల్లారావు (మోటమర్రి), ఉపాధ్యక్షులు కరివేద సుధాకర్‌రావు, సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి సర్వసుద్ధి సరిత, జిల్లా సహకార అధికారి ఎం. పత్యానాయక్, ఎం.బాల్యా నాయక్, సీనియర్ ఇన్స్‌పెక్టర్ బి.రవికుమార్, ఎస్‌కె.మౌలానా, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కె.సందీప్ కుమార్, జూనియర్ ఇన్స్‌పెక్టర్ ఎస్.రవి, ఎఈఓలు కళ్యాణి, నాగసాయి, తేజ, సంఘం కార్యదర్శులు మల్లికార్జున్, కృష్ణారావు, వెంకటేశ్వర్లు, అశోక్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం




**బోనకల్, జులై 04, (ప్రభాతవార్త)**
కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, యుజిసి చైర్మన్ మామిడాకుల జగదీష్ కుమార్, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషిలను భర్తరఫ్ చేయాలని, నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. గురువారం మండల వ్యాప్తంగా ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్‌ను పాటించారు. ఈ సందర్భంగా మధిర డివిజన్ ఎఐఎస్ఎఫ్ నాయకులు షేక్ ఖాసీం బాజీ మాట్లాడుతూ నీట్, యుజిసి-నెట్ పరీక్ష పేపర్ లీకేజల వల్ల దేశంలో సుమారు 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఈ ఇంతవరకు వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి దర్యాప్తు చేయలేదన్నారు. మరో వైపు వెలుగులోకి రాని లీకేజీలు ఎన్నో ఉన్నాయన్నారు. లీకేజీల వల్ల విద్యార్థులకు, నిరుద్యోగ అభ్యర్థులకు ఎన్నో పోటీ, ప్రవేశ పరీక్షలపై ఉన్న విశ్వసనీయత నమ్మకం దెబ్బ తింటుందన్నారు. నీట్, నెట్ పేపర్ లీకేజీల వల్ల నష్టపోయిన అభ్యర్థులకు న్యాయం చేయమంటే కేంద్ర ప్రభుత్వం తమ తప్పును కప్పి పుచ్చుకోవడం కోసం ది నోటిఫికేషన్ ఆఫ్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ చట్టాన్ని తీసుకొస్తున్నట్లు ప్రకటించడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో సాయి గోపి, గణేష్, రాజు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉపకేంద్రానికి ఆక్సిజన్ సిలిండర్, సీలింగ్ ఫ్యాన్ వితరణ



**ఎర్రుపాలెం, జూలై 4, (ప్రభాతవార్త) :**
మండలంలోని కండ్రిక గ్రామానికి చెందిన సోదరులు సాముసూరు సీతారామరాజు, కృష్ణార్జునరాజులు జమలాపురం ఆరోగ్య ఉపకేంద్రానికి రూ. 15వేలు విలువ గల ఆక్సిజన్ సిలిండర్, సీలింగ్ ఫ్యాన్‌లు గురువారం వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శాయిరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పి కుమారి, అంగన్వాడీ టీచర్ అంతోనమ్మ, ఆశాకార్యకర్తలు సునీత, పార్వతి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## కబడ్డీ ప్లేయర్ పీట్ల గోపికి సీవీఆర్ రూ.20వేల ఆర్థికసాయం

**మధిరరూరల్, జూలై 4, (ప్రభాతవార్త):**



మడుపల్లి జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థి పీట్ల గోపికి సీవీఆర్ చిట్స్ అధినేత చెరుకూరి వెంకటేశ్వరరావు రూ. 20వేల నగదును వితరణ చేశారు. పీట్ల గోపి గత నాలుగు సంవత్సరాల నుంచి కబడ్డీ ఆడుతూ మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ప్రథమ బహుమతులు గెలుపొందడమేకాక కెప్టెన్‌గా వ్యవహరించారు. మడుపల్లి స్థానికులు దివంగత చలువాది రామకృష్ణ, జల్లా కృష్ణారావు, డాక్టర్ చారి, పొదిలి మురళీ, మేడికొండ కిరణ్, వేల్పుల బుజ్జి, ఇబ్రాయిమ్ ఆర్థిక సహకారం అందించారు. ప్రస్తుతం నర్వాల్ కబడ్డీ అకాడమీ హర్యానాలో శిక్షణ తీసుకొనుకు నెలకు రూ.8వేల చొప్పున ఐదు సంవత్సరాలు శిక్షణ తీసుకోవాల్సి ఉండగా చెరుకూరి వెంకటేశ్వరరావు పెద్ద మనస్సుతో రూ.20వేలను విరాళంగా అందించారు. ఇంకా దాతల ప్రోత్సాహం ఉంటే తెలంగాణ రాష్ట్రానికి పేరు సంపాదించగలడని జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం తోట నర్సింహారావు, ఉపాధ్యాయులు గోపిని అభినందించారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం







**మధిరరూరల్, జూలై 4, (ప్రభాతవార్త):**
నీట్ పేపర్ లీకేజీపై సుప్రీంకోర్టు జడ్జితో సమగ్ర విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని, బాధ్యత వహిస్తూ ఎన్టీయే సంస్థను తక్షణమే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్‌లో భాగంగా గురువారం మధిర మండల, పట్టణ వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ యూజీ 2024 ఫలితాల్లో హర్యానాకు చెందిన ఒకే పరీక్షా కేంద్రంలో ఏడుగురు విద్యార్థులకు ఆలిండియా ఫస్ట్‌ర్యాంకులు రావడం, వారందరికి 720/720మార్కులు రావడంతో ఎన్నో అనుమానాలు వస్తున్నాయన్నారు. అదే సెంటర్లో ఎగ్జామ్ రాసిన జాన్వీ అనే విద్యార్థిని 179ప్రశ్నలను అటెంప్ట్ చేయగా అందులో 163కరెక్ట్ అయ్యాయని ఆమె 636మార్కులు రావాలి కానీ 720/720ఎలా వచ్చాయంటూ ప్రశ్నించారు. కేంద్రప్రభుత్వం విద్యా కేంద్రీకరణలో భాగంగా నీట్ పరీక్షను తీసుకువచ్చి విద్యను ప్రవేటీకరణ చేస్తుందని విమర్శించారు. పరీక్ష నిర్వహణలో వైఫల్యం చెందినందుకుగానూ ఈ ఏజన్సీని రద్దుచేయాలని, పేపర్ లీకేజీపై మోడీ స్పందించకపోగా సుప్రీంకోర్టు జడ్జితో న్యాయవిచారణకు ప్రధాని మోడీ ఎందుక ఆదేశించడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్నవరపు రామకృష్ణ, సంపసాల శ్రీకాంత్, వెంకటేష్, అశోక్, ప్రేమ్, గోపి, డీవైఎఫ్ఐ నాయకులు తేజావత్ నవీన్, వడిత్యా హరి, కృష్ణ, మురళీ పాల్గొన్నారు.

## మరిపెడ మండల ప్రత్యేక అధికారిగా కృష్ణమూర్తి

**మరిపెడ,జూలై4,(ప్రభాతవార్త)**
మండల ప్రజాపరిషత్ అధికారిగా గురువారం డాక్టర్ ఎం.కృష్ణమూర్తి బాధ్యతలు చేపట్టారు. ఎంపిపి పదవి కాలం ఈ నెల 3తో ముగియడంతో నేటి నుండి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. మండల ప్రజాపరిషత్ సిబ్బంది ప్రత్యేక అధికారికి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపివో ఎడమల పూర్ణచందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి గుగులోతు అరుణ రాంబాబు, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సైని వేధించిన వారిని శిక్షించాలి



**అన్నపురెడ్డిపల్లి, జులై 04, ప్రభాతవార్త**

అశ్వారావుపేట ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రీరాముల శ్రీను ను వేధించి, ఆత్మహత్యా ప్రయత్నానికిపురికొల్పిన వారిని శిక్షించాలంటూ గురువారం అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. శ్రీను ఆత్మహత్య ప్రయత్నానికి వేదింపులే కారణమని, వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, దళిత, గిరిజన ఉద్యోగులపైవేదింపులు జరుగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వల్లా పుల్లయ్య, రమేష్, రాంబాబు, జమలయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రోశయ్య జయంతి వేడుకలు



**జూలూరుపాడు, జూలై 4 - ప్రభాతవార్త:**

జూలూరుపాడులో గురువారం మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ఉడతా వెంకటేశ్వరరావు, టౌన్ అధ్యక్షుడు ఉడతా వేణుగోపాలరావు ఆధ్వర్యంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని నిర్వహించారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా నాయకురాలు తొండెపు నాగమణి, జిల్లా ఆర్యవైశ్య సంఘంమాజీ ఉపాధ్యక్షుడు కొదుమూరి కోటేశ్వరరావు, కొదుమూరి మల్లికార్జున్‌రావు, మండల మాజీ అధ్యక్షుడు పెండ్యాల ప్రసాదరావు, జిల్లా ఆర్యవైశ్య ప్రముఖులు పెండ్యాల కృష్ణమూర్తి, మహంకాళి కృష్ణ, చీమకుర్తి కేశవరావు, తొండపు సుబ్బారావు, వందనపు కమలాకర్‌రావు, చిట్లూరిమహేష్, తొండపుసత్యనారాయణ, ఉడత పూర్ణ చందర్‌రావు, కొదుమూరి భానుప్రకాష్, ఉడత వినయ్‌కుమార్, కంచర్ల రామారావు, వందనపు రాఘవులు, తొండెపు పార్థసారథి, పెం డ్యాల సత్య నారాయణ, పెండ్యాల నగేష్‌కుమార్, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# అనంతారం గ్రామంలో వైద్య శిబిరం



**జూలూరుపాడు, జూలై 4 - ప్రభాతవార్త:**

జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అనంతారం గ్రామంలో గురువారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో జలుబు, దగ్గు, ఒళ్లు నొప్పులు ఉన్న వారిని గుర్తించారు. వారికి వైద్యం చేయడం జరిగింది. మొత్తం 96 మందికి పరీక్షలు చేయగా వీరిలో ఆరుగురికి రక్త నమూనాలు తీసుకోవడం జరిగింది. దీంతోపాటు ఇంటింటి సర్వే చేశారు. కొంతమందికి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారని వారిని గుర్తించడం జరిగింది. పర్సనల్ హై జీన్, వ్యక్తిగత పరిశుభ్రత, డ్రైడే యాక్టివిటీస్, శానిటేషన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో కరుణాకరరెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ ఏసీఎంవో సావిత్రి, ఆశాలు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల ఆణిముత్యం కొణిజేటి రోశయ్య

**లక్ష్మీదేవిపల్లి, జూలై 4 - ప్రభాతవార్త:**

ఆర్యవైశ్యుల ఆణిముత్యం, అపరచాణిక్యుడు, మాటల మాంత్రికుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య జయంతిని మండలంలో కూరా శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెల్లాకుల డైమండ్‌రావు, వేమిశెట్టి శ్రీనివాస్, వెచ్చా శ్రీరాములు, వారుగుండ్ల నాగేశ్వరరావు, క్రాంతికుమార్, కుమ్మరికుంట్ల సుధాకర్, మేళ్లచెరువు రమేష్, వందనపు రాము, వంకాయల సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రోశయ్య జయంతి వేడుకలు



**గుండాల, ప్రభాతవార్త:**

గుండాలలో ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్యజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్ర పదేశ్‌లో ఆర్థిక మంత్రిగా ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పేదిత ప్రజకై అనేక సంక్షేమ పథకాలను రూపకల్పన చేసిన మహానుబావుడిని అన్నారు. ఆర్యవైశ్యుల ఆణిముత్యం కొణిజేటి రోశయ్య నేడు మన మధ్యల లేకపోవడం భాధాకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మానాల వీరన్న, ప్రభాకర్, శ్రావణ్, నాగమల్లయ్య, శ్రీశైలం, శ్రీరంగం శ్రీనివాస్, పలదుగు భరత్; పూజిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రోశయ్య జన్మదిన వేడుకలు



**అన్నపురెడ్డిపల్లి, జులై 04, ప్రభాతవార్త**

ఆర్యవైశ్య ముద్దుబిడ్డ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమం త్రి వర్యులు కీ.శే॥ కొణిజేటి రోశయ్యజన్మదిన వేడుకలను మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు వనమా గాంధీ మాట్లాడుతూ వైశ్యకులంలో పుట్టి విద్యార్థి దశలోనే మంచి నాయకునిగా పేరు తెచ్చుకున్న రోశయ్య రాజకీయాలలోకి అడుగుపెట్టి ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, ఎంపీగా, మంత్రిగా, ముఖ్య మంత్రిగా, గవర్నరుగా మచ్చలేని మనిషిగా ఎదిగారని, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆర్యవైశ్యులురాజకీయాలలో ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు దోసపాటి శంకరరావు, ప్రవీణ్, ప్రదీప్, శ్రీను, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ బంద్ ప్రశాంతం

**అన్నపురెడ్డిపల్లి, జులై 04, ప్రభాతవార్త**



నీట్ ప్రశ్నా పత్రాల లీకేజీపై దేశవ్యాప్తంగా పలు విద్యార్థి సంఘాలు తలపెట్టిన బంద్ గురువారం మండలంలో ప్రశాంతంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ ఎన్.ఎస్.యు.ఐ మండల అధ్యక్షులు షేక్ బాజీబాబు మాట్లాడుతూ 6 వతేదీన జరిగే నీట్ కౌన్సిలింగ్ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని, నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ పై ప్రభుత్వ మౌనం దారుణమని, 24 లక్షల మంది జీవితాలతో కేంద్ర ప్రభుత్వం ఆటలాడుకుంటుందని, ఇప్పటికైనా మొండి వైఖరివీడి నీట్‌ను రద్దుచేసి మళ్ళీ నిర్వహించాలని, ఎన్.టి.ఏ సంస్థను రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. కేజీ టు పిజి విద్యాసంస్థలు బంద్‌కు సహకరించి విద్యార్థులకు అండగా నిలవాలంటూపాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వినతి పత్రాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ వర్కింగ్‌ప్రెసిడెంట్ తలారి అజయ్, సభ్యులు నభి, దస్తగిరి, జానీ, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

**జూలూరుపాడు, జూలై 4 - ప్రభాతవార్త:**

ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బంద్ విజయవంతం అయింది. విద్యాసంస్థల బంద్ విజయవంతంగా జరిగిందని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి యశ్వంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు వంశీ అన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం కేంద్ర విద్యా విధానాన్ని ప్రవేశపెడుతుందని, దాని ద్వారా ఎంతో మంది విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని వెంటనే ఈ కేంద్ర విద్యా విధానాన్ని వెనక్కి తీసుకుఒవాలని విద్యార్థులందరికీ విద్య అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. నీట్ లాంటి పరీక్షల్లో పేపర్ లీకేజీలు జరిగాయని దేశమంతా ఈ పరీక్షలపై నిరుద్యోగులు, ఉద్యమించాలని ఇకనైనా కేంద్ర విద్యాశాఖా మంత్రి రాజీనామా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అభిమిత్ర, కిరణ్, వాసు, సాకేత్, పెరుమాళ్ల పవన్, షేక్ నాగుల్‌మీరా, చాంద్‌పాషా, చందర్‌రావులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా ఆపరేషన్ 'ముస్కాన్'

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**



బడిలో ఉండాల్సిన పిల్లలు పనుల్లో ఉండటం వల్ల వారి బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం ఆపరేషన్ ముస్కాన్‌ను తీసుకొచ్చినట్లు ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలోఆపరేషన్ ముస్కాన్ గురించి వివరించారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా ఆపరేషన్ ముస్కాన్‌పై జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ విధివిధానాలను తెలిపారని పేర్కొన్నారుబడిబయట పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించడం, అనాథపిల్లలెవరైనా ఉంటే వారిని హోమ్ కేర్ సెంటర్‌లకు తరలించనున్నట్లు తెలిపారు. బాలకార్మికులను గుర్తించేందుకువివిధ శాఖలకు చెందిన ఏడుగురు అధికారులతో బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక బృందం డివిజన్ పరిధిలో పరిశ్రమలు, దుకాణాలు, హోటళ్లలో ఇతర పనుల్లో ఉండే పిల్లలను గుర్తించి వారితో పనులు చేయించే యజమానులపై చట్ట ప్రకారం కేసు నమోదు చేస్తామన్నారు. ఈ నెల 31వ తేదీ వరకు ఈ బృందం డివిజన్ పరిధిలోని అన్ని మండలాలలోపర్యటిస్తుందని అన్నారు. తల్లి దండ్రులు సైతం పిల్లలను పనిలో పెట్టడం నేరమని పైసలకు ఆశించి వారి జీవితాలను చీకటి మయం చేయొద్దని సూచించారు. ఇల్లెందు డివిజన్ పరిధిలో బాలకార్మికులు కనిపిస్తే వెంటనే 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# ఉద్యోగులకు ఫారం 16ను అందజేసిన జీఎం



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**

సింగరేణి ఇల్లెందు ఏరియాలో ఉద్యోగులకు ఆదాయపు పన్నుకు సంబంధించిన ఫారం 16ను అందజేశారు. జీఎం జాన్ ఆనంద్ మాట్లాడుతూ ఏరియా ఉద్యోగులకు సంబంధించిన ఆదాయపు పన్ను వివరాలను సులభంగా పొందుపరుచుకోవచ్చని అన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆదాయపు పన్ను వివరాలను ఈ నెల 31లోపు పొందు పరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ మోహన్‌రావు, ఫైనాన్స్ మేనేజర్‌మధుబాబు, సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్, జె.వెంకటేశ్వర్లు, ఉద్యోగులు శ్రీదేవి, రాజు, లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

# రోశయ్యకు ఘన నివాళులు



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోజయ్య జయంతి వేడుకలను ఆర్యవైశ్య సంఘం ఘనంగా నిర్వహించింది. ఆర్యవైశ్య సంఘం పట్టణ, మండల, యువజన సంఘాలు రోశయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం కొప్పురావూరి భాస్కర్‌రావు, కుమారులుసహకారంతో నిరుపేద విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో పొద్దుటూరి నాగేశ్వర్‌రావు, ఆర్వపల్లి రాధాకృష్ణనరేంద్రుల అను, పల్లెర్ల చంద్రశేఖర్, కందె రమేశ్, తాటిపల్లి సుబ్బారావు, పసుమర్తి లక్ష్మణ్‌రావు, విజయ్, శంకర్, రాకేశ్, బసవయ్య, చందా చక్రధర్, సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

# భూమి సమస్యపై పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం

### మెరుగైన వైద్యం కోసం ఖమ్మం

### ప్రభుత్వ ఆస్పత్రికి తరలింపు





*కారేపల్లి, జూలై 4, ప్రభాతవార్త :*

తన స్వాధీనంలో ఉన్న భూమిపై తరచుగా ఇబ్బందులకు గురి చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారని మనోవేదనకు గురై గురువారం సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామానికి పచ్చిపాల భద్రయ్య (57) పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాధితున్ని వైద్యం కోసం ఇల్లందు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి క్షీణించడంతో ఖమ్మం ప్రబుత్వ ఆస్పత్రికి రతలించి వైద్య చికిత్స అందిస్తున్నారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.... మా కుటుంబం 60సంవత్స రాలుగా భూమిపై హక్కు కలిగి ఉండి ప్రస్తుతం సేద్యం చేసుకుంటూ డిజిటల్ పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉన్న భూమిపై మాజీ ఐటీ కమిషనర్ గుగులోతు శంకర్‌నాయక్ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. గురువారం ట్రాక్టర్ ద్వారా మా చేలో దున్నుతుండగా మాకు కాగితాలు ఉన్నాయని, తెలిపిన శంకర్‌నాయక్ మనుషులు లెక్క చేయలేదన్నారు. దీంతో తమకు న్యాయం జరగటం లేదని భావించి భద్రయ్య పురుగు మందు తాగాడని కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే తన స్వాధీనంలో గల భూమి 548/37 ఆ 4ఎకరాలలో 1ఎకరం 20గుంటల భూమి మా తండ్రి వారసత్వంగా వచ్చిందన్నారు. గత 50సంవత్స రాలుగా భూమిని సాగు చేసుకంటూ జీవనం కొనసాగిస్తున్నామన్నారు. అయితే నా వాటా భూమి నేనే సాగు చేసుకుంటున్నానని, ఎవ్వరికి విక్రయించలేదన్నారు. గత సంవత్స రం ఖరీఫ్ సీజన్‌లో నా భూమిలో పత్తి సాగు చేశానన్నారు. శంకర్‌నాయక్ మమ్మల్ని బెదిరించి సాగు చేసిన పత్తి చేను దున్ని వేరొకరికి మిర్చి తోటకు కౌలుకి ఇచ్చారన్నారు. అయితే ఈ భూమికి సంబంధించి మా దగ్గర ఉన్న సమాచారాన్ని కోర్టు ద్వారా కేసు వేయడంతో మాకు ఇంజక్షన్ ఆర్డర్ లభించిందన్నారు. కాగా ఆర్డర్‌ను అమలు చేయాలని అధికారులను కోరిన మాకు సహకరించలేదని ఆరోపించారు. తమకు గల హక్కుల కనుగుణంగా న్యాయం చేయాలని అదికారులను కోరుతున్నారు. కాగా సమాచారం తెలుసుకున్న సీఐ తిరుపతిరెడ్డి సంఘటన స్ధలానికి వెళ్ళి పరిశీలించారు. అనంతరం ఇల్లందు ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్ళి బాధితుడు ఆరోగ్యంపై ఆరా తీశారు. దీనికి సంబంధించి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## నీట్ పరీక్షల రద్దు చేసి మరల నిర్వహించాలి




*వైరా,జులై04,ప్రభాతవార్త:*

వైరా నియోజకవర్గ కేంద్రంలో దేశవ్యాప్తంగా జరిగిన నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీలో అక్రమాలకు పాల్పడిన వారిని శిక్షించాలని, నీట్ పరీక్షను రద్దు చేసి మరల పరీక్షలు నిర్వహించాలని, విద్యాసంఘాల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వైరా పట్టణంలో విద్యార్థులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈస ందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు శ్రావణ్‌కుమార్ మాటానడుతూ ఇటీవల దేశవ్యాప్తంగా జరిగిన నీట్ పరీక్ష పత్రాలు లీకేజీకి పాల్పడ్డ అక్రమార్కులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రశ్నాపత్రాల లీకేజీ వలన విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రశ్నాపత్రాలు లీకేజీలో భాగస్వామనయం ఉండటం వలనే అక్రమార్కులపై చర్యలు తీసుకోకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నీట్ ఎగ్జామ్‌ను మరల నిర్వహించాలని డిమాండ్ చేశారు.



## భూ సమస్యలు పరిష్కారం చేయాలి

*వైరా,జులై04,ప్రభాతవార్త:*

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో రైతుల సమస్యలు పరిష్కారం కోసం ఉద్యమంలో భాగస్వాములు కావాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. గురువారం దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.కొమరయ్య చిత్రపటానికి బొంతు రాంబాబు, వనమా చిన్న సత్యనారాయణ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బొంతు రాంబాబు మాట్లాడుతూ రైతాంగ సాయుధ పోరాటం ఫలితంగా వేలాది లక్షల ఎకరాల భూ కేంద్రీకరణను బద్దలు కొట్టి భూ పంపిణీకి కారణమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యలు పరిష్కారం కాకుండా ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలు కారణమైందని అఆన్నరు. విసునూరు రామచంద్రారెడ్డి గుండాలు జరిపిన దాడిలో కడివెండి గ్రామంలో 1945 జులై 4 దొడ్డి కొమరయ్య అమరుడై తొలి అమరుడిగా చరిత్రలో నిలిచాడని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా నాయకులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు కురుగుంట్ల శ్రీనివాసరావు, శీలం వెంకటరెడ్డి, మల్లెంపాటి ప్రసాద్, తోట కృష్ణవేణి, రమణారెడ్డి, ప్రేమ, నాగరాజు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గ్యాంగ్ రేప్ నిందితులను కఠినంగా శిక్షించాలి

*కారేపల్లి, జూలై 4,, ప్రభాతవార్త :*

ఉద్యోగం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి హైదరాబాద్ ఉప్పల్‌కు వచ్చిన ఒక అమ్మాయికి, సేల్స్ ఎగ్జిక్యూటీవ్ ఉద్యోగం ఇప్పిస్తామని ఆశ చూపి కూల్ డ్రింక్ అని చెప్పి మత్తుమందు ఇచ్చి కారులో తిప్పుకుంటూ 4గంటల పాటు అత్యాచారం చేసిన సంగారెడ్డి, జనార్దన్‌రెడ్డిలను కఠినంగా శిక్షించాలని మండల కాంగ్రెస్ నాయకురాలు పప్పుల నిర్మల డిమాండ్ చేశారు. . ఒకచోట జరిగిన అత్యాచారం మరువక ముందే మరొకచోట జరుగుతుందని ఆవేదన వెల్లిబుచ్చారు. రాష్ట్రంలో మహిళలకు అసలు రక్షణ

## సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

*కొణిజర్ల,జులై04,ప్రభాతవార్త:*

ప్రస్తుతం వర్షాకాలం కారణంగా అధిక తేమ వలన సీజనల్ వ్యాధులు వచ్చే ఆస్కారం ఉన్నందున ప్రతిఒక్కరూ సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని, గ్రేస్ జనరల్ హాస్పిటల్ ఎండి డాక్టర్ విక్టోరియా మారినేని అన్నారు. గురువారం స్థానిక మండల పరిధిలో గల చిన్నగోపతి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రేస్ జనరల్ హాస్పిటల్ తనికెళ్ల వారు నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో పొంచి ఉన్న సీజనల్ వ్యాధులు నివారణకై ప్రతి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని ఆమె అన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రతిఒక్కరూ డాక్టర్ల సలహాలు, సూచనలు తీసుకొని జాగ్రత్తలు పాటించాలని ఆమె సూచించారు. ఈ శిబిరంలో సుమారు 250మందికి ఉచితంగా పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత హాస్పిటల్ డాక్టర్లు పి.సురేందర్, జాన్‌పాషా, మేనేజర్ రంజిత్, ప్రవీణ్, స్థానిక గ్రామ ఎంపిటిసి బూర ప్రసాద్, ఫాస్టర్లు లాజరస్, వినోద్‌కుమార్, జాన్, దాసు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నీట్ ప్రశ్నాపత్రాలు దోషులను కఠినంగా శిక్షించాలి




*కొణిజర్ల,జులై04,ప్రభాతవార్త:*

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్, నెట్ పరీక్షల,ప్రశ్న పేపర్ల లీకేజీలను నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు పిలుపునివ్వగా గురువారం కొణిజర్ల మండలవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థి సంఘాలు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఖమ్మం రాష్ట్ర సమితి సభ్యులు అంబాల గౌతమ్ మాట్లాడుతూ నీట్, నెట్ పరీక్ష పేపర్ల లీకేజ్ వలన నష్టపోయి ఆందోళన చెందుతున్న విద్యార్థులకు తల్లిదండ్రులకు పూర్తిస్థాయి భరోసా కల్పించడంలో కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. దేశవ్యాప్తంగా 24 లక్షల మంది వ్రాసిన నీట్ పేపర్ లీకేజీ ఘటనకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని, పేపర్ లీకేజీపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిచే సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని, పేపర్ లీకేజీ వలన నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని, నేషనల్ టెస్ట్ ఏజెన్సీ ఎన్‌టిఏను రద్దు చేయాలని, నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి దేవేంద్రప్రధాన్ రాజీనామా చేయాలని, పేపర్ లీకేజీ ఘటనపై ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు, విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని, నీట్ పరీక్ష నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సాయి, నరేష్, యశ్వంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల బంద్ సంపూర్ణం...



*కారేపల్లి, జూలై 4,, ప్రభాతవార్త :*

దేవవ్యాప్త విద్యా సంస్థల బంద్ పిలుపులో భాగంగా గురువారం కారేపల్లి మండల కేంద్రంలో సీపీఎం (ఐ) యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యా సంస్థలను సంపూర్ణంగా బంద్ చేయడం జరిగింది. నీట్ పరీక్షను రద్దు చేసి తిరిగి పరీక్షను నిర్వహించాలని, లీకేజీపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలనే నేపథ్యంలో జరిగిన విద్యాసంస్థల బంద్‌లో భాగంగా కొన్ని విద్యా సంస్థలు స్వచ్ఛందంగా పాఠశాలలు మూసి వేయడం జరిగింది. పాక్షికంగా తెరుచుకున్న పూర్తి స్దాయిలో మూసివేశారు. ఈ సందర్బంగా సీపీఎం పార్టీ మండల కార్యదర్శి నరేంద్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హర్ష నాయక్‌లు మాట్లాడుతూ... నీట్ ప్రవేశ పరీక్షల్లో జరిగిన అవకతవకల వల్ల 24లక్షల మంది విద్యార్థులు నష్టపోయి తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. ఉన్నత చదువుల కోసం నిర్వహిస్తున్న నీట్ ప్రవేశ పరీక్షలు నిర్వహించడంలో ఎన్డీఏ ప్రభుత్వం పూర్తిగా విఫలమై తీవ్ర విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఎన్డీఏ హాయాంలో పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్దాయిలో జరిగిందో స్పష్టంగా కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తున్నదని, ఇప్పటికైనా నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (నీట్) చైర్మన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు నునావత్ సాయికిరణ్, మండల ఎన్ఎస్‌యుఐ నాయకులు అనిల్, సన్నీ, సంజయ్, కోటేష్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో వన మహోత్సవం



*కారేపల్లి, జూలై 4, ప్రభాతవార్త :*

శాంతినగర్ ఆశ్రమ పాఠశాల ఆవరణలో గురువారం ప్రధానోపాధ్యాయులు నామా నాయక్ పర్యవేక్షణలో వన మహోత్సవం చేపట్టారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా వివిధ రకాల మొక్కలు ప్లాంటేషన్ చెట్లతో సుందర వనంలా తీర్చిదిద్దారు. ఐటీడీఏ ద్వారా ఈ పాఠశాలకు అనేక బహుమంతులు కూడా లభించాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవంను ప్రతి ఒక్కరూ బాద్యతాయుతంగా తీసుకొని ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాల కనుగుణంగా మొక్కలు నాటాలని హెచ్ఎం పిలుపునిచ్చారు. సీతారాంపురం నర్సరీ నుండి 69పండ్ల మొక్కలను తీసుకువచ్చి పాఠశాల ఆవరనలో నాటినట్టు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో విద్యా సంస్థల బంద్ సంపూర్ణం

**సత్తుపల్లి, జూలై 04, ప్రభాతవార్త:**
దేశవ్యాప్తంగా నీట్ విద్యార్థులకు జరిగిన అన్యాయానికి నిరసనగా పలు విద్యార్థి సంఘాలు గురువారం విద్యా సంస్థలకు ఇచ్చిన పిలుపు మేరకు సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యా సంస్థల సంపూర్ణంగా బంద్ నిర్వహించాయి. దేశ వ్యాప్తంగా కేజీ టూ పీజీ వరకు విద్యా సంస్థల బంద్ పిలుపులో భాగంగా పిడిఎస్‌యు, పివైఎల్, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో ఆయా సంఘ నాయకులు ఇచ్చిన పిలుపు మేరకు

నియోజకవర్గంలో విద్యా సంస్థలను ఆయా విద్యార్థి సంఘాల నేతల ఆధ్వర్యంలో సంపూర్ణ బంద్ నిర్వహించారు. అనంతరం సత్తుపల్లి పట్టణంలో ప్రభుత్వ మరియు ( ప్రైవేటు కళాశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులచే పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం ర్యాలీలో వారు మాట్లాడుతూ నీట్ పరీక్షలు రద్దు చేసి తిరిగి పరీక్షలు నిర్వహించాలని బీజేపీ డౌన్ ..డౌన్ అంటూ నినాదాలు చేస్తూ విద్యార్థినీ, విద్యార్థులు రింగ్ సెంటర్ వద్ద కొది సేపు ధర్నా నిర్వహించారు. పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి వెంకటేష్, పివైఎల్ జిల్లా కార్యదర్శి రాకేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బెజవాడ సాయిలు మాట్లాడుతూ దేశంలోని వివిధ బీజేపీ పాలిత రాష్ట్రాలో పేపర్ లీకేజీ జరిగిందని, దేశ






వ్యాప్తంగా విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, మేథావులు, ప్రజా స్వామ్య వాదలు ఈ విషయమై ఉద్యమిస్తున్నారని వారు అన్నారు. ఈ పేపర్ లీకేజీ స్కామ్ ద్వారా 24 లక్షల మంది విద్యార్థినీ, విద్యార్థులు ఆందోళనకు గురువుతన్నారని, ఇందులో ఎక్కువ తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులే ఉన్నారని వారు అన్నారు. తెలుగు రాష్ట్రాల నుండి ఎన్నికైన కేంద్ర మంత్రులు, ఎంపీలు నీట్ పరీక్ష గురించి ఆందోళన చెందుతున్న విద్యార్థుల సమస్యపై స్పందించకపోవడం శోచనీయమని వెంకటేష్, రాకేష్, సాయిలు ఆవేధన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పిడిఎస్‌యు ఉపాధ్యక్షులు నవీన్, పీవైఎల్ డివిజన్ అధ్యక్షులు డి. కామేష్, యాదగిరి, భరత్, ఆనంద్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తిరుమలనాయక్, జి. తరుణ్, స్వామి త దితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో : –

దేశ వ్యాప్తంగా జరిగిన నీట్ పరీక్ష లీకై విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని, వెంటనే ఆ పరీక్షలు రద్దు చేసి మరలా నిర్వహించాలని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బలమూరి వెంకట్ పిలుపు మేరకు సత్తుపల్లిలో ఆ సంఘం విద్యార్థి నేతల ఆధ్వర్యంలో ఈ ప్రైవేటు విద్యా సంస్థలను గురువారం బంద్ చేయించి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. నీట్ పరీక్ష రద్దు విషయంలో కేంద్ర మంత్రులు స్పందించకపోతే ఎన్ఎస్‌యుఐ ఆ ధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఎన్ఎస్‌యుఐ సత్తుపల్లి డివిజన్ అధ్యక్షుడు అరవపల్లి సందీప్‌గౌడ్, ఆ సంఘం నాయకులు సాయ గోవర్ధన్, వలి, దినేష్‌లు హెచ్చరించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు తేజా, వెంకటేశ్వరరెడ్డి, కొల్లి అక్షయ్, సతీష్‌రెడ్డి, హేమంత్, ప వణ్ కుమార్, భాను, యస్వంత్ కుమార్ తదితరులతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## విద్యా సంస్థల బంద్ విజయవంతం



**తల్లాడ, జులై 04, ప్రభాతవార్త**
నీట్ పరీక్ష విధానాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థి యువజన సంఘాల విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యుడు సత్తెనపల్లి నరేష్ మాట్లాడుతూ నీట్ పరీక్షా విధానాన్ని పరీక్ష పేపర్లు లీకేజ్ వ్యవహారాన్ని కేంద్ర ప్రభుత్వం దీనికి సంబంధించిన దోషులను కఠినంగా శిక్షించాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు. 23 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన విషయాన్ని ప్రధాని నరేంద్ర మోడి కానీ కేంద్రంలో విద్యాశాఖా మంత్రి గాని కనీసం వారికి అసలు ఈ వ్యవహారమే జరిగినట్లుగా వారు వ్యవహరిస్తున్న శైలి భావి భారత పౌరులైన విద్యార్థుల పట్ల విద్యా వ్యవస్థ పట్ల కేంద్రంలో బిజేపి ఎటువంటి నిబద్ధత ఉన్నదనేది మనం ఒకసారి అర్ధం చేసుకోవాలని, వెంటనే దీనిపై ప్రధాని స్పందించి, నీట్ అభ్యర్థులందరికీ మరలా పరీక్ష నిర్వహించి, వారికి న్యాయం చేయాలని, దీనిపై సమగ్ర విచారణ జరిపించి ఈ పరీక్ష పేపర్లో లీకేజికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. కార్తీక్, రామకృష్ణ, శివ, ప్రసాద్, నాగరాజు పాల్గొన్నారు.

## కల్లూరులో విద్యాసంస్థల బంద్ విజయవంతం



**కల్లూరు, జులై 04, ప్రభాతవార్త**
విద్యార్థి యువజన సంఘాల సమైక్య ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు మేరకు నీట్ పరీక్ష లీక్‌లకు కారణమైన ఎన్టీఆర్ సంస్థను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో గురువారం కల్లూరు మండలంలో విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్‌కు సహకరించి పాఠశాలలకు మూసివేసి బంద్‌లో పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఐటిలో సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మానం



**కల్లూరు, జులై 04, ప్రభాతవార్త**
కల్లూరు పట్టణ ముస్లిం మైనార్టీ కాంగ్రెస్ నాయకులు షేక్ బాజీబాబా కుమార్తె షేక్ షాదీమా ఇఫ్పాత్, కల్లూరుకు చెందిన ఎండి. అజీమ్‌పాషా కుమార్తె సుమయలు జట్పిహెచ్ఎస్‌లో పదవ తరగతిలో అత్యుత్తమ జిపిఏ పాయింట్లతో బాసర ట్రిబుల్ ఐటిలో సీటు సాధించిన సందర్భంగా సత్తుపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి విద్యార్థులను సన్మానించి, విద్యార్థినిల తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, నాయకులు బాగం ప్రభాకర్, కల్లూరు పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి



**పెనుబల్లి, జులై 04, ప్రభాతవార్త**
మండల పరిధిలోని రామచంద్రరావు బంజర లో దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి కార్యక్రమం గురువారం రొంటి రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మామిళ్ళ వెంకటేశ్వర్లు జిల్లా కమిటి సభ్యులు గాయం తిరుపతిరావు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు ఎదిరించి భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటంలో వీర మరణం పొంది 78 ఏళ్ళు గడుస్తున్నా ఆయన జ్ఞాపకాలు మాత్రం చరిత్రలో ఎన్నటికీ సజీవమేనన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భారత నాగేశ్వరరావు, చిన్నం శివ, బన్నీ, చెన్నారావు, కంచు మురళి, ఎలగా నరసింహ, బన్నె రాము, బొమ్మకంటి వెంకటేశం పాల్గొన్నారు.

## కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి



**పెనుబల్లి, జులై 04, ప్రభాతవార్త**
పెనుబల్లి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రులలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సి ంగ్ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఐఎఫ్‌టియూ జిల్లా కార్యదర్శి జి. రామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పెనుబల్లి ప్రధాన ఆసుపత్రిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్ సోర్సి ంగ్ కార్మికులకు గత రెండు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, ఫలితంగా కార్మికులు వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు ఇవ్వండని కాంట్రాక్టర్‌ని ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, జీతాలు ఇవ్వని కాంట్రాక్టర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇఫ్ట్యూ జిల్లా నాయకులు అమర్లపూడి శరత్, పాపరావు, సరోజిని, లక్ష్మి, రమేష్, నాగమణి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసుని సేవా కార్యక్రమాల్లో పుల్లయ్య బంజర మహిళల భక్త బృందం

**కల్లూరు, జులై 04, ప్రభాతవార్త**
కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామ పంచాయితీ నుండి శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానంలో, శ్రీ శ్రీనివాసుని సేవా కార్యక్రమాలు నిర్వహించుటకు 15 మంది మహిళల భక్త బృందం గత నెల 30వ తేదీ తిరుపతి వెళ్ళారు. ఆదివారం వరకు తిరుపతిలోనే వివిధ కార్యక్రమాల్లో కిష్టంశెట్టి ఝాన్సీ ఆధ్వర్యంలో కె. పద్మావతి, కాకిత సత్యావతి, కాకిత రమాదేవి, కె. రుక్మిణి, కిష్టంశెట్టి లక్ష్మి, కిష్టంశెట్టి సంధ్యారాణి, కె. బ్రహ్మాచారి, సిద్దు, రమ, పోలోజు సరస్వతి, లతా, ఎర్రంశెట్టి స్రవంతి, రమ, రామిశెట్టి నాగేంద్రమ్మ సేవలదిస్తున్నారు.

## వేంసూరులో బంద్ విజయవంతం

**వేంసూరు, జూలై 04, ప్రభాతవార్త:**



నీట్ పరీక్షలు రద్దు చేసి మరలా పరీక్షలు నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్వంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో చేపట్టిన బంద్ విజయవంతంగా ముగిసింది. ఎస్ఎఫ్ఐ నాయకులు షేక్. హమీద్, బి. అజయ్‌ల ఆధ్వర్యంలో వేంసూరు, మర్లపాడు, లచ్చన్నగూడెం, వెంకటాపురం, కందుకూరు, చౌడారం, లింగంపాలెం, బడినపాడు, భీమవరం గ్రామాల్లోని పాఠశాలలను బంద్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు హమీద్, అజయ్‌లు మాట్లాడుతూ నీట్ పరీక్షల పేపర్ లీక్ వలన దాదాపు 30 లక్షల మంది విద్యార్థులకు నష్టం జరిగిందని, వీరికి నష్టపరిహారం చెల్లించాలని, విద్యా రంగాన్ని రక్షించాలని డిమాండ్ చేశారు. మరలా విద్యార్థులకు నీట్ పరీక్షలు నిర్వహించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ పరిరక్షణ కోసం, విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు జరుపుతూనే ఉంటామని వారు హెచ్చరించారు. నీట్ పరీక్షలు మరలా నిర్వహించేల కేంద్ర మంత్రులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రతీ ఎకరానికి రైతు భరోసా ఇవ్వాలి

**అశ్వారావుపేట రూరల్, జూలై 4 ప్రభాతవార్త:**
సాగులో ఉన్న ప్రతీ ఒక్క ఎకరానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా వర్తింప చేయాలని తెలంగాణ పామాయిల్ రైతు సంఘ కన్వీనర్ పుల్లయ్య కోరారు. గురువారం రైతుభరోసా అమలు విది విధానాలుపై సూచనలు, సలహాలు కోసం సొసైటీ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాజన సభలో పుల్లయ్య మాట్లాడారు. ఎటువంటి షరతులు లేకుండా సాగు దారులకు, పోడు భూములకు, కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలని కోరారు.

## విద్యా సంస్థల బంద్ విజయవంతం




*నేలకొండపల్లి, జూలై 4 ప్రభాతవార్త:*

నీట్ సమస్య పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా వివిద విద్యార్థి, యువజన సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు గురువారం నేలకొండపల్లి నందు యవజన కాంగ్రెస్, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, బిఆర్ఎస్ యూత్ విభాగంల ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా సంస్థలు బంద్ స ంపూర్ణంగా విజయవంతమైంది. ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాఠశాలలు, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు తరగతులను బహిష్కరించి బంద్‌లో పాల్గొన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రధాన మంత్రి నరేంద్రమోడి అవలంభిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వారు నినాదాలు చేస్తూ గ్రామంలో ప్రదర్శన జరిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పొనుకుల సుధాకర్, నాయకులు హరీష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కే.నాగుల్‌మీరా, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉస్మాన్, నవీన్, దీపక్, సన్నీ, వేణు, యశ్వంత్, సాయి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి



*నేలకొండపల్లి, జూలై 4 ప్రభాతవార్త:*

వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ అనుబంధ ఏఐపికేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు రేపాకుల శివలింగం, రాష్ట్ర నాయకులు బందెల వెంకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ మేరకు గురువారం సిపిఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ, ఏఐపికేఎంఎస్ ఆధ్వర్యంలో నాయకుల ప్రతినిధి బృందం నేలకొండపల్లి మండల తహసీల్దార్ కే.గౌరీశంకర్‌కు వినతిపత్రం అందచేసారు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం రూ.600కు పెంచాలని, 50 ఏళ్ళు దాటిన వ్యవసాయ కార్మికులకు ఐడి కార్డులు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు పగిడికత్తుల రామదాసు, మండల కార్యదర్శి చిర్రా బిక్షం, నాయకులు పగిడికత్తుల వెంకటేశ్వర్లు, దామళ్ళ రామదాసు, కూరపాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కొమరయ్య వర్ధంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి...

*కామేపల్లి, జూలై 4 ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం సాయుధ రైతాంగా పోరాటానికి రక్త తర్పణం చేసి ఆంకురార్పణ చేసిన దొడ్డి కొమరయ్య వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ డిమాండ్ చేశారు.కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో దొడ్డి కొమరయ్య 75వ,వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి మల్లిబాబు యాదవ్ గురువారం నివాళులర్పించారు.అనంతరం మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ... నాటి నైజాం పరిపాలనకు, వెట్టి చాకిరి నిర్మూలనకు, అరాచకాలు సృష్టిస్తున్న రజాకార్ల పాలనకు విసునూరు దేశముఖ్ , రామచంద్రరెడ్డి, దొరల పానలకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో ఎర్రజెండా నీడలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అగ్ర భాగాన నిలిచి దొరల గడీలను బద్దలు కొట్టే క్రమంలో తుఫాకీ తూటాలు బలి అయిన దొడ్డి కొమరయ్య ఈనాటి ప్రతి ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచారని, తెలంగాణను గుర్తు చేసుకున్నప్పుడల్లా మొట్టమొదట దొడ్డి కొమరయ్యను గుర్తు చేసుకోవాల్సి న బాధ్యత తెలంగాణ ప్రజలందరికి ఉందని మల్లిబాబు యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ మండల సంఘం నాయకులు మేకల మల్లిఖార్జునరావు, బానోత్ నర్సి ంహానాయక్, శీలం పుల్లయ్య, బద్దల శేఖర్, సురేష్, మేకపోతుల మహేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, చింతల వెంకయ్య, రాయల నాగశంకర్, డేరంగుల తిరపయ్య, గుండ్ల ఆనందరావు, నల్లబెల్లి అన్వేష్, బానోత్ రవి, గుండ్ల రమేష్, జల్ల రవి, పగిడిపల్లి నాగరాజు, చల్ల బుచ్చిబాబు, పందుల బాబు, చల్ల మల్లయ్య, ద్వారా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ ఎంఇవోగా బి.చలపతిరావు బాధ్యతలు

*నేలకొండపల్లి, జూలై 4 ప్రభాతవార్త:*



నేలకొండపల్లి మండల ఇంచార్జ్ ఎంఇవోగా బి.చలపతిరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు తన నియామకం పత్రాన్ని మండల పరిషత్ కార్యాలయం టైపిస్ట్ హుస్సేన్‌కు అందచేసారు. ఇప్పటి వరకు సత్తుపల్లి ఎంఇవో బి.రాములు ఇక్కడ ఇంచార్జ్ ఎంఇవోగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కాగా, తాజాగా ఆరెగూడెం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.చలపతిరావు ఇక్కడ ఇంచార్జ్ ఎంఇవోగా నియామకమైనారు.

## స్వామి వివేకానంద స్ఫూర్తితో యువకులు పని చేయాలి



*నేలకొండపల్లి, జూలై 4 ప్రభాతవార్త:*

స్వామి వివేకానంద స్ఫూర్తితో యువకులు పని చేయాలని నేలకొండపల్లి మండల బిజేపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ వెల్లడించారు. గురువారం కొత్తకొత్తూరు గ్రామం నందు స్వామి వివేకానంద వర్ధంతి వేడుకలు బిజేపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా స్వామి వివేకానంద చిత్రపటం వద్ద పాగర్తి సుధాకర్ పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, బిజేపి నాయకులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో నేపాలి గూర్కా రాజ్‌బహదూర్ మృతి



*నేలకొండపల్లి, జూలై 4 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి గ్రామం నందు నైట్ వాచ్‌మెన్‌గా పని చేస్తున్న నేపాలి గూర్కా రాజ్‌బహదూర్ (45) గురువారం కొత్తకొత్తూరు గ్రామం వద్ద హటాత్తుగా గుండెపోటు రావడంతో మృతి చెందాడని గ్రామస్తులు చెప్పారు. నేపాల్‌కు చెందిన గూర్కా రాజ్‌బహదూర్ గత కొంతకాలంగా నేలకొండపల్లి గ్రామం నందు నైట్ వాచ్‌మెన్ పని చేస్తున్నాడని వారు చెప్పారు. కాగా గురువారం కొత్తకొత్తూర్ గ్రామ వద్ద సైకిల్ వెళ్తున్న గూర్కా రాజ్‌బహదూర్‌కు హటాత్తుగా గుండెపోటు రావడంతో సైకిల్ పై నుంచి క్రింద పడ్డాడని వారు చెప్పారు. ఇది, గమనించిన స్థానికులు గూర్కా రాజ్‌బహదూర్‌కు సిపిఆర్ చేసి నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గమద్యలో మృతి చెందాడని వారు చెప్పారు.

## బాసర త్రిపుల్ ఐటిలో సీట్ సాధించిన విద్యార్థి రాకేష్

*నేలకొండపల్లి, జూలై 4 ప్రభాతవార్త:*



ఆరెగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి గోరెంట్ల రాకేష్ బాసర త్రిపుల్ ఐటిలో సీట్ సాధించడం పట్ల గ్రామస్తులు, ఆరెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసారు. గురువారం ఆరెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సదరు విద్యార్థి గోరెంట్ల రాకేష్‌ను ఆపాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.చలపతిరావు, ఇతర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించి




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## దొడ్డి కొమరయ్య ఆశయాల సాధన కోసం ఉద్యమించాలి



*నేలకొండపల్లి, జూలై 4 ప్రభాతవార్త:*

తెలంగాణ సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమరయ్య ఆశయాల సాధన కోసం ఉద్యమించాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి పిలుపు నిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటయోధుడు, అమరజీవి దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి వేడుకలను గురువారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు సిపిఎం పార్టీ, ఎస్ఎఫ్ఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత అమరజీవి దొడ్డి కొమరయ్య చిత్రపటం వద్ద మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేవి రామిరెడ్డి మాట్లాడుతూ నైజామ్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో దొడ్డి కొమరయ్య అమరుడైనాడని ఆయన అన్నారు. భూమి కోసం, వెట్టి చాకరీ విముక్తి కొమరయ్య ఎర్రజండా చేతబట్టి వీరచిత పోరాటం చేసాడని ఆయన కొనియాడారు. దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో రాభోయే కాలంలో సిపిఎం శ్రేణులు, యువకులు, విద్యార్థులు మరింతగా పోరాటాలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకుడు సామాల మల్లిఖార్జున్‌రావు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పొనుకుల సుధాకర్, నాయకులు హరీష్, అరవి ంద్, చందు, యోగి, అశోక్, ఉదయ్‌కిరణ్, యశ్వంత్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## పది ఎకరాల లోపు రైతులకు రైతు భరోసా ఇవ్వాలి



*నేలకొండపల్లి, జూలై 4 ప్రభాతవార్త:*

పది ఎకరాల లోపు భూములు ఉన్న రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం వర్తింప చేయాలని, దీని వలన రైతులు అందరికి న్యాయం జరుగుతుందని పలువురు రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా పథకం గురించి రైతుల సూచనలు, సలహాలను తీసుకునేందుకు గురువారం బోదులబండ, మంగ్రాజుపల్లి, రామచంద్రపురం పిఏసిఎస్‌ల ఆధ్వర్యంలో మహాజనసభ ఆయా సంఘాల అధ్యక్షులు అనంతు కాశయ్య, తోట వెంకటరావు, గూడవల్లి రామబ్రహ్మం అధ్యక్షతన జరిగాయి. ఈ సభలో డిప్యూటి రిజిస్ట్రార్ నీరజ మాట్లాడుతూ రైతు భరోసా పథకం అమలు కోసం రైతులు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆమె చెప్పారు. ఇన్‌కంటాక్స్ చెల్లించే వారిని, ప్రభుత్వ ఉద్యోగులను రైతు భరోసా పథకం వర్తింప చేయవద్దని కొందురు రైతులు చెప్పారు. రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని, ధాన్యంకు కింటాకు రూ.500 చొప్పున బోనస్ ఇవ్వాలని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతులకు సకాలంలో ఎరువులు సరఫరా చేయాలని వారు కోరారు. ఈ సభలలో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌లు శ్రీదేవి, శంకరరావు, నేలకొండపల్లి మండల ఏవో దేశబోయిన అరుణకుమారి, సిఇవోలు ఏ.నాగేశ్వరరావు, పరమేశ్వరరావు, మాధవరావు, పలువురు ఏఇవోలు, వివిద సొసైటీల డైరక్టర్‌లు, రైతులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ముందస్తు చర్యలు తీసుకోవాలి

## వర్షాలతో ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా పటిష్ట చర్యలు

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్






**ఖమ్మం, జులై 4, ప్రభాతవార్త:**

వర్షాలతో ఆస్తి, ప్రాణ నష్టం,సీజనల్ వ్యాధుల నియంత్రణకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిఒలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్తు పట్ల ముందస్తు ఏర్పాట్లతో అధికారులు సన్నద్ధంగా ఉండాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రజలకు కష్టం కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వర్షాలు వచ్చినప్పుడు ముంపు ప్రాంతాలు, ప్రమాదకరనీటి వనరుల పట్ల ముందస్తుగా మ్యాపింగ్ చేసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండల మున్సిపాలిటీ స్థాయిలో వారి వారి పరిధిలో ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయో గుర్తించి వాటిన సరిదిద్దాలన్నారు. శిథిలావస్థకు చేరిన ఇండ్లలో ఉన్న వారిని ముందురోజు సురక్షిత ప్రాంతానికి చేర్చాలని, ఇందుకు ప్రతి గ్రామంలో ఒక భవనాన్ని గుర్తించి సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రతి మురికి కాల్వను ప్రారంభం నుండి తుది వరకు పరిశీలించి పడ్డ వర్షం బయటకు వెళ్లకుండా చూడాలని, ప్రతి మురికి కాల్వకు డిసిల్టింగ్ చేసి ఎక్కడా నీరు ఆగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విపత్తు సంభవిస్తే ప్రతి వార్డు గ్రామ స్థాయిలో ఒక బాధ్యత గల అధికారిని కేటాయించి, ఆ అధికారి ఫోన్ నెంబర్ ఆగ్రామంలో విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులు ఇట్టి విషయమై పర్యవేక్షణ చేయాలన్నారు. సమస్యలు వచ్చినప్పుడు మందుల రవాణాకు ఇబ్బందులు కలుగుతాయని ఇట్టివి జరగకుండా ముందస్తుగా ప్రతి వార్డు గ్రామ పంచాయితీల్లో ఒక భవనాన్ని గుర్తించి మందులు స్టాక్‌లో ఉంచాలన్నారు. నీటి నిల్వలు ఉండడంతో దోమలు అపరిశుభ్రత దృష్ట్యా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం లేకుండా ప్రతి డ్రెయిన్‌ను శుభ్రంగా ఉంచడం ప్లాస్టిక్‌ని తొలగించడం,బ్లీచింగ్ ఫాగింగ్ చేయడం చేయాలన్నారు. ఫీవర్ సర్వే చేయాలని వైద్య శిబిరాల నిర్వహణ చేయాలని ఆయన తెలిపారు. పరిశుభ్రత సీజనల్ వ్యాధుల నియంత్రణపై వాట్సాప్ సందేశాలు గ్రూపుల్లో పోస్ట్ చేయాలన్నారు. డ్రైనేజ్ పకడ్బందీగా చేపట్టాలని, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు పక్కాగా చేయాలని ఆయన అన్నారు. గ్రామాల్లో విలేజ్ సమావేశాలు నిర్వహించి ముందస్తు చర్యలపై అవగాహన కల్పించాలని ఇట్టి సమావేశాల్లో వైద్యాధికారులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సురక్షిత త్రాగునీరు అందేలా చూడాలని, ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకుల క్లీనింగ్, క్లోరినేషన్ క్రమం తప్పకుండా చేపట్టాలని, మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీల నియంత్రణ వెంట వెంటనే చేపట్టాలని ఆయన తెలిపారు. నిల్వ నీటిలో దోమలు అభివృద్ధి చెందుతున్నాయని వీటిని అరికట్టుటకు ఆయిల్ బాల్స్ సిద్ధం చేసుకోవాలని, దోమల వ్యాప్తి చెందకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథ సర్వే ఈనెల 10లోగా పూర్తి చేయాలన్నారు. గత అనుభవాలు దృష్టిలో పెట్టుకొని అధికారులు సమన్వయంతో అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఈవో ఎస్.వినోద్, డిపిఒ హరికిషన్, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.సైదులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# ఆగస్టు 15నాటికి లింక్ అవుతుందా..!!

## సీతారామపై కర్షకుల కోటి ఆశలు

## ఈ సంవత్సరం కూడా సాగర్ జలాలపై నిరాశే

## సీతారామపై తుమ్మలతో సహా మంత్రుల ప్రత్యేక దృష్టి

## ఖమ్మం జిల్లాలో 1.60లక్షల ఎకరాల సాగునీరు



**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

ఆగస్టు 15నాటికి సీతారామ ఎత్తిపోతల ద్వారా గోదారమ్మ వైరా రిజర్వాయర్‌లోకి పరుగున వస్తుందా... ఈ సంవత్సరం కూడా నాగార్జున సాగర్ జలాలపై రైతులు నిరాశతో ఉన్నారు... గత సంవత్సరం సాగర్ ఆయకట్టు దాదాపు 2లక్షల ఎకరాల్లో వరినాట్లు పడలేదు... ఈ సంవత్సరం సీతారామ ఎత్తిపోతల ద్వారా వైరా రిజర్వాయర్‌లోకి లింక్ కెనాల్ ఏర్పాటు చేసి 1.60లక్షల ఎకరాలకు నీరందించే బృహత్తర కార్యక్రమం యుద్ధ ప్రాతిపదికన సాగుతోంది.... అందుకే ఆయకట్టు రైతులు కూడా గోదావరి జలాలపై కోటి ఆశలు పెట్టుకున్నారు... గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మంజిల్లా రైతుల కాళ్లు కడగాలనే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆకాంక్ష త్వరలోనే నెరవేరబోతుందా...? తుమ్మలతో పాటు రాష్ట్ర డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖల మంత్రి భట్టి విక్రమార్కతో సహా రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా ఈ ప్రాజెక్టుపట్ల ప్రత్యేక దృష్టితో పనిచేస్తున్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే జిల్లా ఇంచార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి నలుగురు మంత్రులు సీతారామ ప్రాజెక్టు పనుల వేగవంతానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారు.. ఏన్కూరు మండలం నుంచి వైరా రిజర్వాయర్‌లోకి వచ్చే ఒక వాగులోకి సీతారామప్రాజెక్టు కెనాల్‌ను లింక్ చేయడం ద్వారా అతి తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌లో నింపే కార్యక్రమానికి జిల్లా మంత్రులు రూపకల్పన చేసి వేగంగా పనులు పూర్తి చేసేందుకు నిధులతో సహా అన్ని అనుమతులు యుద్ధ ప్రాతిపదికన మంజూరు చేయించి పనులను పరుగులు తీయిస్తున్నారు. బహుళార్ధ సాధకమైన వైరా మధ్యతరహా నీటి పారుదల ప్రాజెక్టు ఈ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా మారిపోనుంది. ఈ రిజర్వాయర్ పరిధిలో 25వేల ఎకరాల ఆయకట్టుతో పాటు దాదాపు వైరా మధిర నియోజకవర్గాలకు తాగునీరు కూడా సరఫరా అవుతుంది. దీంతో పాటు ఏన్కూర్ మండలంలోనే నాగార్జున సాగర్ ఎడమకాలువకు సీతారామ జలాలను లింక్ చేయడం ద్వారా అక్కడి నుంచి దిగువన ఉన్న కల్లూరు, సత్తుపల్లి ప్రాంతాల్లోని చెరువులన్నింటికి నీటి సరఫరా జరిగి ఆయా చెరువుల పరిధిలో ఉన్న లోకల్ డిస్ట్రిబ్యూటరీ విధానంతో దాదాపు ఒక లక్ష 60వేల ఎకరాలకు పుష్కలంగా సాగునీరు అందించేందుకు పకడ్బందీ ప్రణాళికతో ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తున్నారు. ఆగస్టు చివరి వారం వరకు సాగర్ ఆయకట్టులో వరినాట్లు వేస్తారు. మంత్రులు చెబుతున్న విధంగా ఆగస్టు 15నాటికి గోదావరి జలాలు సాగర్ ఎడమ కాలువకు లింక్ చేయడంతో వైరా రిజర్వాయర్‌లోకి నీరు వచ్చే విధంగా చేస్తే ఆయకట్టు రైతులకు నీటి కొరత ఉండదు. ఒక వేళ ఈ సంవత్సరం కూడా నాగార్జున సాగర్ నిండకపోయిన ఈ పరిధిలో ఉన్న ఆయకట్టు రైతులు నీటి కొరత లేకుండా గోదావరి జలాల ద్వారా పంటలు పండించుకునే అవకాశం ఉంది. ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అనుకున్న సమయానికి పూర్తి చేసే విధంగా సమర్ధవంతంగా పనిచేస్తున్నట్లు కనిపిస్తోంది. తుమ్మల నాగేశ్వరరావు దీనిపై ప్రత్యేక దృష్టి సారించి రెవిన్యూ, ఆర్థిక శాఖల మంత్రులతో పాటు ఇంచార్జి మంత్రి సహకారం కూడా తీసుకొని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే ఒక సంవత్సరం పంట నష్టపోయిన రైతులు ఈ సంవత్సరం సీతారామపై ఆశలు పెట్టుకొని ఆ ప్రాజెక్టు పనులను కూడా ఖమ్మం జిల్లాకు చెందిన రైతాంగం ప్రత్యేకంగా వెళ్లి చూసి వస్తున్న సందర్భాలు కూడా చూస్తున్నాం. గోదావరి జలాలు అనుకున్న ప్రకారం ఆగస్టు 15నాటికి వస్తే ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులకు స్వాతంత్ర్యం ఉత్సవాలతో పాటు జిల్లా సస్యశామలమైన సందర్భంగా గోదావరి తల్లి కరుణపై ఉత్సవాలు జరుపుకోవచ్చు.



# రాష్ట్ర మంత్రి తుమ్మలను కలిసిన విలీన ప్రాంత ప్రజలు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

ఈ నెల 6వ తేదీన రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీ సందర్భంగా భద్రాచలం పట్టణంలో అంతర్భాగంగా ఉండి ఏపీలో విలీనం అయిన ఐదు గ్రామపంచాయతీలు ఎటపాక, కన్నాయిగూడెం, గుండాల, పురుషోత్తపట్నం, పిచ్చుకలపాడు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలపాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గురువారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. గత పది సంవత్సరాలుగా పోలవరం ముంపులో లేకపోయినా, ప్యాకేజీ జాబితాలో లేకపోయినా ఆంధ్రలో ఉండి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఈ సందర్భంగా తుమ్మల వారితో మాట్లాడుతూ .. భద్రాచలంపై పూర్తి అవగాహన ఉందని అన్నారు. భద్రాచలంపై భాగంలో ఉన్న ఐదు గ్రామపంచాయతీలు తెలంగాణకు తిరిగి ఇచ్చే విధంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో చర్చలు జరుపుతామని అన్నారు. రెండు రాష్ట్రాల సీఎంల సమావేశంలో ఐదు గ్రామపంచాయతీల అంశంపై మాట్లాడతానని అన్నారు. త్వరలోనే ఐదు గ్రామపంచాయతీలు తెలంగాణలో కలుస్తాయని అన్నారు. అదేవిధంగా ఐదు పంచాయతీలకు చెందిన రైతుల రుణాలను మాఫీ చేయాలని మంత్రికి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఏ.రసూల్, యశోద రాంబాబు, తోటకూర రవికుమార్, ముప్వా శ్రీనివాస్, ఎస్ఏ సమీర్, గోడేటి రవికుమార్, ముప్వా రాము, పెద్దినేని వెంకటేశ్వర్లు, అనుగోజు మురళి, గోసుల వీర్రాజు, పసుపులేటి రాంబాబు, బండారి వీరభద్రం, బేతి పాపారావు, సూరిశెట్టి సత్యనారాయణ, రెడ్డిబోయిన సాయిబాబు, జెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి వరద బాధితులను కాపాడండి

## -భద్రాద్రి అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించండి

## -సీఎంకు లేఖ రాసిన బూసిరెడ్డి శంకర్‌రెడ్డి

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



గోదావరి వరద బాధితులను కాపాడండి .. భద్రాద్రి అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించండి అంటూ భద్రాద్రిప్రాంత పరిరక్షణ సమితి చైర్మన్ బూసిరెడ్డి శంకర్‌రెడ్డి గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికు లేఖ రాసారు. రాష్ట్ర విభజన అనంతరం రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలుస్తున్న సందర్భాన్ని అభినందిస్తున్నానని ఆ లేఖ ద్వారా తెలిపారు. భద్రాద్రి ప్రాంతం అభివృద్ధికి ఆమడదూరంలో ఉందని, గోదావరి నది వరదలకు ప్రతి సంవత్సరం కుదేలు అవుతూ వస్తుందని వాపోయారు. భద్రాచలానికి ఇరువైపుల ఉన్న బూర్గంపహాడ్, సంజీవరెడ్డిపాలెం, నాగినేనిప్రోలురెడ్డిపాలెం, సారపాక,మోతె, తాళ్ళగొమ్మూరు, ఇరవెండి తదితర గ్రామాలు ప్రతి యేటా వరద ముంపుకు గురవుతున్నాయని ఆవేదన చెందారు. భద్రాచలం వైపు కరకట్టను కాస్త విస్తరించి భద్రాచలం పట్టనాన్ని కాపాడడానికి ప్రయత్నించడం సంతోషదాయకమని, అదేవిధంగా బూర్గపహాడ్, సారపాక వైపు కరకట్టను నిర్మించాలని కోరారు. పోలవరం ప్రాజెక్టులో ముంపుకు గురవుతున్న రైతులుక ఇవ్వాల్సిన ఆర్‌వోఆర్ ప్యాకేజీ కూడా సదరు రైతులకు ఇప్పటి ఇవ్వలేదని అన్నారు. పర్ణశాలకు వెళ్ళాలంటే భద్రాచలం దాటిన తరువాత ఆంధ్రలోకి వెళ్ళిన ఎటపాక, కన్నాయిగూడెం దాటి వెళ్ళాల్సి వస్తుందని, భద్రాచలం ప్రాంతాన్ని ముక్కలు చేసి ఏడు మండలాలు ఆంధ్రలో కలిపి భద్రాచలం పట్టణాన్ని మాత్రమే తెలంగాణ ఉంచడం మొండంలేని తలకాయ లాగా తయారైందని వాపోయారు. కావున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భద్రాచలంపై దృష్టి సారించాలని కోరారు. తిరిగి పూర్వవైభవాన్ని, పునరాభివృద్ధి చేయా లంటే ఆంధ్రప్రదేశ్‌లోకి వెళ్ళిన ఏడు మండలా లను తిరిగి భద్రాచలం లో కలిపి, భద్రాచలాన్ని జిల్లా కేంద్రంగా చేస్తే తప్ప ఈ ప్రాంతం అభివృద్ధి చెందదని ఆ లేఖలో బూసిరెడ్డి శంకర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు.